# తెలుగుజ్యోతి

తెలుగు కళాసమితి ద్వారా వెలువడుచున్న సారస్వత పత్రిక

# TELUGU JYOTHI

*A Literary Magazine*

*from The Telugu Fine Arts Society, Inc.*

"ఇందుప్రియ"
నవల
23వ పేజీలో



సెప్టెంబరు 3, '89
"రసధ్వని"
5 PM
HINDU TEMPLE
FLUSHING
(5వ పేజీలో)


TFAS
C/O RAMA K. CHALIKONDA
1650 OHIO AVENUE
NORTH BRUNSWICK, NJ 08902


MURTHY BHAVARAJU
1061 VAIL RD.
PARSIPPANY NJ 07054

Non-Profit
Organization
Bulk Rate
U.S. Postage
PAID
Permit# 55
SOMERSET, NJ

AUGUST
1989

ADDRESS CORRECTION REQUESTED

# తెలుగుజ్యోతి

తెలుగు కళాసమితి ద్వారా వెలువడుచున్న సాహిత్య పత్రిక

సంపుటి: 6 ఆగష్టు 1989 సంచిక: 8

**THE TELUGU FINE ARTS SOCIETY, INC.**
(A TAX EXEMPT AND NOT FOR PROFIT CORPORATION)
1650 Ohio Avenue, North Brunswick, NJ 08902

తెలుగు కళాసమితి



**Board of Trustees**
**1988 & 1989**

**President**
Mr. Rama K. Chalikonda
(201) 937-6991

**Vice President & Chairperson, Community Affairs**
Mr. Mahesh Saladi
(718) 458-6290

**Secretary**
Dr. V. Rajarao Bandaru
43 Church Lane
East Brunswick, NJ 08816
(201) 821-4268

**Treasurer**
Mr. Krishna Vemuri
(201) 249-8468

**Committee Chairpersons**

**Annual Events**
Ms. Madhavi Vemuri
(201) 251-4983

**Membership Services**
Ms. Prema Reddy
(201) 876-9138

**Special Programs**
Dr. M.D.N. Rao
(201) 627-8245

**Philanthrophic Projects**
Ms. Vijayalakshmi Chimmiri
(718) 445-6098

**Youth Activities**
Ms. Bharathi Kintala
(201) 580-0991

**Editor, Telugu Jyothi**
Dr. Kidambi Raghunath
1 Woodlake Drive
Piscataway, NJ 08854
(201) 463-0876



We acknowledge with thanks the Editors of Andhra Jyothi Telugu weekly and Wisdom magazines for allowing us to publish material from their magazines.


**మామాట:** ఈ దేశంలో ఎక్కువ రోజులుంటున్న కొద్దీ రకరకాల సమస్యలు ఉద్భవించడం కద్దు. మనకు తెలియకుండానే మనం, మనది అనుకున్న సంస్కృతిని మరిచిపోవడం జరుగుతున్నది. "మనం" అనుకునే బదులు "నా" అనుకునే పరిస్థితి ఏర్పడుతోంది. "కనువిప్పు" కథలో ఒక మహత్తర సత్యం బోధపడుతున్నది. మనమే మన పెద్దలను చూసుకోలేకపోతే ఓ ఇరవై సంవత్సరాల తరువాత మనం ఎలా వుంటామో. "పాచికలు" లో కాలి ఏదయినా సమస్యలు ఒకటే అని తెలుపుతున్నది. "లోకువగా అనుకుంటే" కథలో భార్యాభర్తల సంపాదన.. భర్త ఆధిపత్యం.. ఇలాగే వుండాలా ఎన్నేళ్ళయినా అనిపిస్తుంది. మనం నిత్యం చూస్తున్నదే! "దొంగలలో"... రెండు కథలు ఏపలు వారి కనుక్కోవడం ఎంత కష్టమో అది తెలుపుతున్నది. ఇవన్నీ ఆలోచనలు రేపేవే. ఇప్పటి నుండి మన భవిష్యత్తుకు బందోబస్తు చేసుకోకపోతే ఎలా మరి. ఎన్నో సంవత్సరాలుగా ఎంతో మంది ప్రయత్నిస్తూనే వున్నారు. మనవ్యక్తిత్వంలో ఇండ్లని. ఎవరూ ముందడుగు వేయడం లేదు. భయమా? సందిగ్ధమా?? లేక నిర్లక్ష్యమా. మీరే చెప్పండి.

— కే. ర. —

విషయసూచిక:


1. మామాట .......... 2
2. అమ్మా కథ చెప్పవూ... కథ.. కొవకళ్ళరమారావు .......... 3
3. TFAS NEWS .......... 5
4. TANA NEWS .......... 7
5. 20 QUESTIONS ... K.V.RAO .......... 9
6. I DO NOT UNDERSTAND... LAXMI VADLAMUDI .......... 9
7. కనువిప్పు.. కథ... పుండి పెద్ది శేషుశర్మ .......... 11,12,13
8. APPEAL .......... 13
9. పాచికలు.. కథ... సత్యశ్రీ .......... 15,16,17
10 APPLICATION FORM .......... 17
11. కర్తవ్యక కర్మ.. స్కెచ్.. భావరాజు పరబ్రహ్మమూర్తి .......... 19
12. వర్షధ్వానం.. గేయం.. శశికాంత్ శాతకర్ణి .......... 19
13. మార్పు జగతి తీర్పు.. గేయం: ఇంద్రసుమన్ బాబు .......... 19
14 పురాణకథలు.. ప్రయాగ రామకృష్ణ .......... 22
15. ఇందుప్రియ.. నవల.. పాటిబండ్ల విజయలక్ష్మి .......... 23,24,25,27
16. లోకువగా అనుకుంటే.. కథ.. టి.పి. శాంతకుమారి .......... 26,27
17. కన్నెకళ్ళు.. గేయం.. ఉప్పల లక్ష్మణరావు .......... 27
18. BCT TRUST .......... 29
19. దొంగలలో? దొరలలో?.. కథ .......... 31
20. ఘనరాగ పంచరత్నములు. ఆరభి.. గౌళ .......... 32
21. MATRIMONIAL .......... 33
22. TAXES ... DAMA VENKAIAH .......... 35
23. ANSWERS TO 20 QUESTIONS.. KUR .......... 37
24. దొరల్లో దొంగ, దొంగల్లో దొర.. కథ.. వెల్లటూరి గంగరాజు 38


Please Patronize our Advertisers


EDITORIAL COMMITTEE: Dr. Kidambi Raghunath, Dr. Murty P. Bhavaraju, Mr. Rama K. Chalikonda, Dr. K.V.R. Chary, Mr. Venakaiah Dama, Dr. Rama K. Jonnada, Ms. Indira Kolli, Dr. K.V. Rao, Dr. M.D.N. Rao, Mr. Mahesh Saladi, Mr. Laxminarayana Tangirala.



Ad Donations: Cover Pages: $400, Full Page: $300, ½ Page: $175, ¼ Page: $100 per year. Year Starts in January. We will prorate the rates to December usually.

PLEASE PATRONIZE OUR ADVERTISERS......


అట్టమీద:
"రామా! కోదండరామా!!"
— నాని, విజయవాడ


The Articles published and the views expressed are those of the authors only and not necessarily reflect the opinions of either the editors or the Telugu Fine Arts Society.

## అమ్మా! కథ చెప్పవూ!

"మా చిట్టివి కదూ! రా అమ్మా! తొందరగా వచ్చి అన్నం తిని వెళ్ళు, రా తల్లీ రావే! నువ్వు మంచిదానివట, చక్కగా బువ్వ తింటావట!"

తన చిన్నారి చిట్టివి అన్నం తినిపించడానికి ఆ మాతృ హృదయం ఆరాటంతో ప్రేమతో పల్కిన పల్కులు.

"నా కాకలిగా లేదమ్మా!" చిట్టి జవాబు. మూడో క్లాసు చదువుతున్న చిట్టి తెలివి తేటల్లో అమోఘం. అమ్మకి గారాల కూచి.

"కథ చెబుతా అన్నం తింటావా" తన కూతుర్ని ఏ విధంగా నైవా అన్నం తినిపించాలని తల్లి తాపత్రయం.

గిన్నెలో కలిపిన పెరుగన్నం తీసుకుని చిట్టి దగ్గరకు వచ్చి కథ మొదలెట్టిందా మమతాను రాగ మాతృమూర్తి.

"అనగా అనగా ఒక కాకి. ఆ కాకి నోట్లో ఒక రొట్టె ముక్క వుంది."

"ఛీ! ఈ డొక్కు కథ నా కొద్దు" అలాంటి పాతకథలు వినడం చిట్టికి చికాకుగా వుంది.

"సరే! ఇంకో కథ చెబుతా విను" అంటూ మరో ముద్ద పెట్టిందా తల్లి.

"అనగా అనగా ఒక రాజ్యం. ఆ రాజ్యంలో ఒక రాజ



కుమారుడు. ఒక రోజు రాకుమారుడు..."

"ఆపవమ్మా! బోర్, బోర్, ఈ రాకుమారుల కథలన్నీ ఉత్త బోర్......" మూతి మూడు వంకరలు తిప్పుతూ అన్నది చిట్టి.

"మరేం కథలు కావాలే నీకు. నా కొచ్చిన కథలే ఇవి. అన్నది తల్లి.

"నాకు ఎన్.టి.ఆర్. కథ కావాలి. ఆరు కోట్ల ఆంధ్రులకు అన్న ఎలా అయ్యాడు రామారావు. ఆ కథ చెప్పు. మా బళ్ళో అందరూ ఎన్.టి.ఆర్. గురించే చెప్పు కుంటున్నారు. నాకు ఆ కథ చెప్పమ్మా!" ఆత్రంగా అడిగింది చిట్టి.

ఆ "అంటూ ఆశ్చర్య పోయిందా తల్లి.

పాతకథలు బోర్ అంటున్న తన చిన్నారి చిట్టి మూడవ తరగతి చదివే ఈ పిల్లకు నేటి రాజకీయ కథలు కావాల్సి వచ్చినందుకు ఆ ఆశ్చర్యం.

— కొనకళ్ళ రామారావు

### రివర్స్ జోక్

సిటీలో వుండి కాలేజీలో చదువుకుంటున్న కొడుకు చాలా కాలానికి పల్లెకి వస్తే, ఆప్యాయంగా వడ్డించి అడిగింది తల్లి:

"ఏం బాబూ! అన్నమే తినడం లేదు?"

"ఏం లేదమ్మా. హోటల్లో తినీ, తినీ ఇంట్లో భోజనం సహించడంలేదు" చెప్పాడు కొడుకు.

తల్లి నిరుత్తరే!









హాస్యప్రియ నుండి - కృతజ్ఞతలతో




**• 22 kt. GOLD SETS**

EXCLUSIVELY DESIGNED
With.

- Precious & Semi Precious Stones
- Ear Rings, Rings, Bangles,
- Bracelets, Pendants, etc.
- Both South & North Indian Designs.

**24 kt. GOLD BANGLES,**
**• CHAINS, COINS etc.**
**• PEARLS • CORAL**
**• JADE • GARNET**
**• CRYSTALS etc.**

**• FASHION JEWELRY SETS**
(Gold Plated) In Semi Precious Stones, For All Occasions.

## CORAL & JADE NOVELTY INC.

80-35 159th STREET, JAMAICA N.Y. 11432
CALL SHANTA BHAT • 718-591-5154



# A Message From The Bank Non-Resident Indians Like To Call Their Own....

**Watch Your NRI Deposits In India Grow Fast With Our Highly Competitive Interest Rates!**

EARN:

**Upto 17.92% Per Annum On Your Non-Resident Rupee (NRE) Deposits**
(Yield for a 5-year deposit with reinvestment plan)

**Upto 11.34% Per Annum On Foreign Currency Non-Resident (FCNR) Deposits**
(Yield for a 3-year deposit with reinvestment plan)

Your Deposits Are:

**REPATRIABLE.**
**FREE** of income tax and wealth tax in India.
**FREE** of gift tax for gifts to close relatives.

With our **Personalized Service** we can provide you with details on many more attractive schemes to suit your particular needs. Just contact any of our nearest overseas branches, or one of the 1900 branches in India.

**Current Effective FCNR Rates (In US$)**

| PERIOD | SIMPLE INTEREST | EFFECTIVE ANNUAL YIELD |
|---|---|---|
| 6 Months | 9.50% | 9.50% |
| 1 Year | 9.75% | 9.99% |
| 2 Years | 10.00% | 10.77% |
| 3 Years | 10.00% | 11.34% |

बैंक ऑफ़ इंडिया
(भारत सरकार का उपक्रम)

**Bank of India**
(Government of India Undertaking)

**HEAD OFFICE:** Express Towers, Nariman Point, Bombay 400021, India
**NEW YORK BRANCH:** 277 Park Avenue, New York, NY 10172 • (212) 753-6100
**SAN FRANCISCO AGENCY:** 555 California Street, Suite #4444, San Francisco, CA 94104 • (415) 956-6326
**WEST INDIES BRANCH:** P.O. Box 694, Grand Cayman, Cayman Islands, West Indies

FOR FDIC INSURED LOCAL DEPOSITS & NON-RESIDENT INDIAN DEPOSITS
PLEASE CALL OUR TOLL-FREE NO: **1-800-232-2828**

## తెలుగు కళాసమితి నిర్వహించిన రెండు అత్యద్భుత ప్రదర్శనలు:

**జూలై 23వ తేదీన న్యూయార్క్ జెఫర్సన్ స్కూలులో శ్రీమతి ఆత్రేయపుండల** కూచిపూడి, భరతనాట్య ప్రదర్శన వారి గురువుగారు శ్రీమతి కే. ఉమారామారావు (లాస్యప్రియ, హైదరాబాదు) గారి పర్యవేక్షణలో ఎంతో సుందరంగా జరిగింది. అభినయంలోనూ, హావభావప్రదర్శనలోనూ, రూపురేఖలలోనూ తనకు తానే సాటి అనిపించుకుంది ఆత్రేయ. అందుకు తగినట్టు, శ్రీమతి లక్ష్మీ సుబ్రహ్మణ్యం గారి గానం, శ్రీమతి ఉమారామారావు నట్టువాంగం, శ్రీమతి ద్వారం మనోరమ గారి వాయులీనం, శ్రీ నాగేశ్వరరావు గారి మృదంగ విన్యాసాలు కార్యక్రమానికి కలికితురాయి తొడిగాయి. ఆ రోజు ఎంతో వేడిగా వున్నా పలువురూ విచ్చేసి కార్యక్రమాన్ని జయప్రదం గావించారు. అంతకుముందు **చిరంజీవి సంజయ్ శాంతారామ్** యొక్క నృత్యప్రదర్శన జరిగింది. అతి చిన్నవయస్సులోనే కన్నడ చిత్రరంగంలో బహుముఖంగా ప్రశంసలనందుకున్న తెలుగు చిన్నవాడు సంజయ్ నృత్యవిన్యాసాలు అద్భుతంగా ఉన్నాయి. తనకో ప్రత్యేకమైన స్థానం ఏర్పరచుకున్నాడు సంజయ్. తె.క.స. ఈ చిరంజీవికి ఆశీస్సులు తెలుపుతున్నది.

**జూలై 29వ తేదీ న్యూజెర్సీ నార్త్ బ్రన్స్విక్ హైస్కూల్లో ప్రఖ్యాత సినీనటుడు చంద్రమోహన్ బృందంచే** రెండు హాస్యనాటికలు "పూజకు వేళాయెరా", "వశీకరణం" ప్రదర్శింపబడ్డాయి. శ్రీ శంకరమంచి పార్థసారథి రచించిన ఈ నాటికలలో ప్రతి వాక్యం హాస్యపూరితంగా వుండి ప్రేక్షకులను కడుపుబ్బ నవ్వించాయి. దానికి తగ్గట్టు శ్రీమతి భానుమతీ రాజగోపాలరావు, శ్రీయుతులు నందూరి రాజగోపాలరావు, చంద్రమోహన్, ర. సుబ్రహ్మణ్యం, రవికుమార్ల హావభావప్రదర్శన, వాచికం, శ్రీమతి జలంధర చంద్రమోహన్ వ్యాఖ్యానం అద్భుతంగా వుంటింది. ఈ నాటికలకు శ్రీ రాజగోపాలరావు గారు దర్శకత్వం వహించారు. ఖండసమ్మైన శ్రుతములను అర్థం తెలుసుకోకుండా కేవలం మూఢాచారంగా ఆచరిస్తే ఎలాగుంటుందో హాస్యపూరితంగా వర్ణించారు రచయిత మొదటి నాటికలో. భార్యభర్తలమధ్య పోట్లాటలు సహజం. అంతమాత్రాన సర్దుకుపోకుండా భర్తను వశపరచుకోవాలని మూలికలను సంపాదించుకుంటే పర్యవసానాలు ఎలాగుంటాయో చూపించారు రెండవ నాటికలో. **ఈ నాటికల సందర్భములో కుమారి జొన్నాడ పద్మ** కూచిపూడి నృత్యప్రదర్శనలను గావించింది.

కార్యక్రమం అద్భుతంగా వుందని ఆహూతులందరూ మెచ్చుకున్నారు.

Your Patronage is important to us. Join us for Glory

సెప్టెంబరు 3, 1989 - ఆదివారం - మధ్యాహ్నం 5 గంటలకు న్యూయార్క్ హిందూ దేవాలయములో 45-57, BOWNE ST. FLUSHING; NY మన సంఘ సభ్యులచే "రసధ్వని" శాస్త్రీయ సంగీత కార్యక్రమము - ఆర్కెస్ట్రాతో - వేంకటేశ్వర బ్రహ్మోత్సవాల సందర్భంగా:

పాల్గొను వారు: శ్రీమతులు ప్రభ రఘునాథ్, ఉషా రఘురామ్ సాతలూరి, ఆబార్ర్తి, వత్సలా గబ్బూర్, శ్రీదేవి చారి, కల్పకం కొత్తమాసు, కుమారి ఉషా రఘునాథ్. శ్రీయుతులు కే.వి.ఆర్. చారి, ఎస్.టి. చక్రధర్, మురళీ బాలచంద్రన్, ప్రశాంత్ కొమ్మైరకాడు... అందరూ విచ్చేయగలరని ప్రార్థిస్తున్నాం.

## ఉత్తర అమెరికాలో నెలవారీగా వెలువడుతున్న ఏకైక తెలుగు పత్రిక "తెలుగు జ్యోతి"

సప్తమ ఉత్తర అమెరికా సమ్మేళన సందర్భంగా తెలుగు ఫౌండేషన్ వారు బహూకరించిన అవార్డులలో '10 ఫైనలిస్టు'లలో మన సంఘపు యువజనులు కాత్రిండి యుద్ధరకూ రికగ్నిషన్ ప్లేక్స్, ధ్రువ్ తడికొండకు $1000 బహుమతి (9 వమా) లభించింది. ఈ బహుమతి గ్రహీతలకు తె.క.స శుభాభివందనలు

**RECOGNITION PLAQUE WINNERS**

Srireka Dayanidhi
256-22, 147th Avenue
Rosedale NY 11422

**DAYANIDHI, Srirekha**
Seventeen year old Srirekha has just graduated from high school in Rosedale, New York, and received numerous awards and honors for her school activities. She has participated in many extra-curricular activities both in her school and in the Telugu community. An accomplished Kuchipudi and Bharta Natyam dancer as well as a vocal and instrumental musician, she has performed for many audiences in the New York area Indian and Telegu Associations since 1982. She was a youth artiste and performer at two TANA conventions. Her father works with the U.N. Mission, and her mother is an Assistant Administrator. Srirekha plans to attend S.U.N.Y. at Stonybrook and pursue a career in medicine.

Mythreyi G. Sharma
44 Martha Jones Road
Westwood MA 02090

**SHARMA, Mythreyi**
Eighteen year old Mythreyi, an academically accomplished student, graduated this June from Westwood High School in the Boston area. She worked in the laboratory aspects of the clinical genetics program at the Children's Hospital of the Harvard Medical School. Mythreyi is versatile with her extra-curricular activities in the school and community. She was captain of the varsity tennis team and co-editor-in-chief of the yearbook. Musically gifted, she excels in classical Indian vocal music and Veena, as well as being a pianist and member of the chorale. She has had many honors/awards/achievements. Her father is a physician, and her mother is a homemaker. She has a younger sister in school. She plans to attend Wellesley College and pursue a career in medicine.

# PADMINI KRISHNAMURTHY

**Corals, Jade & Pearls**

**Silk & Cotton Handloom Saris**

(Largest Selection of South Indian Silks & Cottons)

**35-62 73rd STREET**

**JACKSON HEIGHTS, NY 11372**

**718 565-1202**

**By Appointment Only · Mail Orders Accepted!**

## *The Fastest Way For Your Savings To Grow...*

### Earn highest interest

We pay the highest interest rates allowed by law on money deposited in India. No bank can pay higher rates on Foreign Currency Non Resident (FCNR – US dollars or pounds sterling) or Non Resident External (NRE – rupee) accounts.

### Fast, efficient service

You are a valued customer at SBI, not an account number on a computer screen. Our employees give you fast, efficient service with up-to-date account information. Deposit your money in India and get personal banking service with all the benefits of modern banking technology. Our computerized services are spreading in India to continually improve our services for you.

### It's easy to bank with SBI

Open and operate your accounts by mail. Or call us toll free to get current interest and exchange rates, account application forms or for information about your personal banking needs.

### You can benefit by banking with SBI

* No income, wealth or gift tax in India
* Low minimum balances; no service charges to maintain account
* Deposits fully repatriable in dollars
* Loans freely available against fixed deposits
* Earn interest from day of deposit

CALL TOLL-FREE 1-800-227-4309

**STATE BANK OF INDIA** where your money grows fast

NEW YORK: 460 PARK AVE. (57TH ST.) NEW YORK, NY 10022 • (212) 735-9600
42-08 MAIN STREET, FLUSHING, NY 11355 • (718) 445-3900
LOS ANGELES: 707 WILSHIRE BLVD., SUITE 1995, LOS ANGELES, CA 90017 • (213) 623-725
CHICAGO: 19 LASALLE STREET, SUITE 200, CHICAGO, IL 60603 • (312) 621-1200

**TELUGU ASSOCIATION OF NORTH AMERICA NEWS.**

The following are elected to the Executive Committee of TANA for the years 1989-1991.

1. Dr. Sathyanarayana Nallamothu
   -President
2. Dr. Janardhana Reddy Vinta
   -Executive Vice-President
3. Dr. Narasaraju Mantena
   -Secretary
4. Mr. Sudhakar Pavuluri
   -Treasurer
5. Mr. Mohan D. Gandhi
   - Joint Secretary
6. Mr. Ramkishan Rao Damanna
   - Regional V.P. (Atlanta)
7. Mr. Raghavendra Rao Baddi
   - Regional V.P. (Chicago)
8. Mr. Janardhana Rao Allada
   - Regional V.P. (Denver)
9. Dr. Venkata Rao Yeleti
   - Regional V.P. (Detroit)
10. Dr. A.V.N. Reddy
    - Regional V.P. (Houston)
11. Mr. Subba Rao Ravipudi
    - Regional V.P. (Los Angeles)
12. Dr. Subhashini Reddy Bandaru
    - Regional V.P. (New York)
13. Mr. Rama Subba Reddy Danireddy
    - Regional V.P. (Washington D.C.)

Five Trustees for the Foundation:

1. Dr. Nehru Cherukupalli
2. Mr. Vasudeva Reddy Garlapati
3. Mr. Seetha Ramaiah Mannava
4. Mr. Sri Krishnamurthy Nuthi
5. Mr. Ramchander G. Reddy

=========================================

AD-HOC COMMITTEE FOR Miss Telugu America & Master Telugu America Contest

It is proposed to set-up an ad-hoc committee under the Chairmanship of DR. KIDAMBI RAGHUNATH, 1 Woodlake Drive, Piscataway, NJ 08854, (201) 463-0876 to develop the rules and regulations for the selection of Miss Telugu America and Master Telugu America, who will be crowned at the TANA Youth Conferences. Suggestions are invited for the criteria including proper name for the contest winners. Please send your suggestions to Dr. K. Raghunath or to the following members of the ad-hoc committee (OTHER MEMBERS TO THE COMMITTEE WILL BE ADDED LATER ON.)

1. Srinivas Polavarapu (201) 808-3323
2. Raja Karanam (215) 947-2616
3. Aruna Patibandla (619) 324-6350
4. Sai Rani (617) 862-4587
5. Roopa Chary (419) 382-0566
6. Krishna Vemuri (201) 249-8468

..................................

.. Sathynarayana Nallamothu
- President

The Governing Body of TANA consisting of Executive Committee, Presidents of the Member Associations, Past Presidents of TANA, Chairperson of Various Committees (to be nominated), Past Convenors are meeting in Columbus, Ohio, August 19 - August 20, 1989. For further details please call Dr. Venkat Rao Yeleti, (614) 476-3890.

---

సప్తమ ఉత్తర అమెరికా తెలుగు సమ్మేళనము జూలై 1-2, 1989 వ తేదీలలో టెక్సస్ రాష్ట్రంలోని హ్యూస్టన్ నగరంలో సుమారు 2000 మంది ఆహూతుల సమక్షంలో చక్కగా జరిగింది. డాక్టర్ భద్రిరాజు కృష్ణమూర్తి గారు ముఖ్యాతిథులుగా వ్యవహరించారు. రెండురోజులు జరిగిన యీ కార్యక్రమములలో, సాంస్కృతిక కార్యక్రమములు, సాంఘిక, న్యాయ, యాజమాన్య, వైద్యుల, రచయితల, శాస్త్రవేత్తల సమస్యల పై చర్చలు జరిగాయి. ఇవేగాక కవిసమ్మేళనము, అష్టావధాన కార్యక్రమములు కూడా జరిగాయి. యువజన కార్యక్రమములు కూడా జరిగాయి. ఈ కార్యక్రమములలో ముఖ్యంగా పేర్కొనదగ్గవి. పెక్కు రాష్ట్రములనుండి, భారతదేశంనుండి ప్రదర్శింపబడ్డ కార్యక్రమములలో, అట్లాంటా నుండి గిరిజా కళ్యాణం నృత్యనాటిక, హ్యూస్టన్ నుండి శ్రీపదరాయణా నృత్యనాటిక, ఋతువర్ణన నృత్యం, వాషింగ్టన్ నుండి శంకరాభరణ నాటిక, హరికథ, క్లీవ్‌లండ్ నుండి వశీకరణ నాటిక, లలిత సంగీత కార్యక్రమములు మొదలైనవి. ఇవే గాక భారతదేశం నుండి వచ్చిన కళాకారులు: శ్రీమతి అలేఖ్య పుంజాల కూచిపూడి నృత్యం, చంద్రమోహన్ బృందం చే పూజకు వేళాయెరా నాటిక, మదుసాని ప్రసాద్ అష్టావధానం, కొడవటిగంటి రోహిణీప్రసాద్ సితార్ కార్యక్రమం, శ్రీమతి శోభారాజు బృందం చే అన్నమాచార్యుల కృతుల కార్యక్రమం, శ్రీమతి పి. సుశీల, రామకృష్ణ బృందం చే సినిమా పాటల కార్యక్రమం, శ్రీమతి జమున పరిచయం మొదలైనవి పేర్కొనదగ్గవి. ఇంతమంది కళాకారులను ఒకవేదిక మీదకు తీసుకువచ్చి కార్యక్రమములను ప్రదర్శింపచేయడం ఎంతో శ్రమతో కూడుకొన్న పని. దీన్ని చక్కగా నిర్వహించారు కార్యకర్తలు. అయితే సాంస్కృతిక కార్యక్రమములు, మిగతా కార్యక్రమములు అన్నీ ఒకేసారి పలుప్రదేశములలో జరుగడంవల్ల అన్నికార్యక్రమములను చూసే అవకాశం ఆహూతులకు లభించలేదు. వచ్చినవారందరకూ రెండుపూట్లు భోజన సదుపాయములను సమకూర్చడంలో కార్యకర్తలు కృతకృత్యులయ్యారు. సాంస్కృతిక కార్యక్రమములకై కేటాయించిన ప్రదర్శన శాల ఎంతో బాగుంది. రకరకాల సెట్టింగులలో కార్యక్రమములు రంజుగా సాగాయి. అయితే మిగతా చర్చలు, యువజన కార్యక్రమ విశేషములను వివరించడానికి కాలం సరిపోలేదు. ఇవన్నీ చూస్తుంటే ఈ సమ్మేళనములు సాంస్కృతిక కార్యక్రమములకేనా అనిపిస్తోంది. వీటిపై ఎంతో శ్రద్ధ కనిపించినట్లు అనిపించలేదు. ఇంకో భవనములో పలురకములయిన వ్యాపార సంబంధమైన stalls ను ఏర్పరచారు. అందులో బంగారు, చీరల stalls లో తప్ప మిగతా వాట్లలో ఎక్కువ మంది ఉన్నట్లు కనిపించలేదు. భారతదేశం నుండి ఇంతమంది కళాకారులను రప్పించినందువల్ల సమయం చాలక వారికి తక్కువ వ్యవధి ఇవ్వడం జరిగింది. అదేగాక ఇతర ప్రదేశములలో వారి ప్రదర్శనలు ఏర్పాటు చేయుటకు కష్టసాధ్యమాయెనని పలువురు అన్నారు. ముందు ముందు అందరూ సహకరించి ఈ విషయములలో శ్రద్ధ తీసుకోవలసిన అవసరం ఎంతో ఉంది. ఎనిమిదవ సమ్మేళనం ఎలాగుంటుందో

— కిడాంబి రఘునాథ్.



# DAMA VENKAIAH ASSOCIATES

## TAXES, INSURANCE AND PENSION SERVICES

**140-14 Laburnum Ave.**
**Flushing, NY 11355**

(718) 762-7173
(718) 961-3654
(201) 463-0876

SEMINARS ON TAXES, INSURANCE AND PENSION TOPICS

CALL FOR CONVENIENT LOCATIONS

**COMPARE:** WITH U.S. Life, Metropolitan, Prudential, N.Y. Life, Equitable, MONY, Travelers, John Hancock, etc.

**Level premium (does not go up) cash value insurance**—Insurance offered by Northwestern Mutual Life Insurance Co. Home office: Milwaukee, Wis.

**Rated #1 in Low Cost** by A.M. Best's actual 20 year surrender cost index.

**NOTICE: This is not a Universal life product—we *do not* recommend Universal life products.**

| EOL Plan Age | Insurance Amount | Premium | 10th Year Cash Value* | 20th Year Cash Value* |
|---|---|---|---|---|
| 30 | $100,000 | $ 741 | $ 7,774 | $ 29,951 |
| 35 | 100,000 | 893 | 9,355 | 35,422 |
| 40 | 100,000 | 1,094 | 11,270 | 41,857 |
| 45 | 100,000 | 1,357 | 13,638 | 49,272 |
| 50 | 100,000 | 1,709 | 17,183 | 59,802 |
| 53 | 100,000 | 1,979 | 19,716 | 67,237 |
| 55 | 100,000 | 2,189 | 21,661 | 72,897 |
| 60 | 100,000 | 2,856 | 27,484 | 89,470 |
| 65 | 100,000 | 3,805 | 36,012 | 112,320 |

*Includes dividends which reflect current claim, expense, and investment experience and are not guarantees of future results.

## NEW FIVE PAYMENT PLANS

**Insurance Amount $100,000** ACL Plan

| Age | Premium | Age | Premium |
|---|---|---|---|
| 35 | 1,336 | 50 | 3,120 |
| 40 | 1,750 | 55 | 4,158 |
| 45 | 2,332 | 60 | 5,477 |

**WE HAVE PLANS WITH EVEN LOWER PREMIUMS—CALL FOR RATES**

**If you can find a truly less expensive policy we will refund your premiums. Ask for details.**

**Northwestern Mutual Life®**

The Quiet Company.® Where actions speak louder than words.

## TELUGU JYOTHI'S 20 QUESTIONS OF THE MONTH



In this forum, every month Telugu Jyothi publishes 20 interesting questions on a particular subject and provides answers elsewhere. This month, the subject is about NATIONS OF THE WORLD.

1. How many independent nations are there in the world now ?
2. Name the world's smallest independent nation/state and its population
3. Which nation has the world's highest population at present ?
4. Name the countries whose names start and end with the same letter in English language. There are nine !
5. Name 3 countries whose names commence with 'Z' in English.
6. In which country, the soverignity of the King or Queen is lost, if the King or Queen does not have child ?
7. Which country has a Navy, yet it does not have seacoast ?
8. Which country has the longest coastline ?
9. Which country has changed "hands" many times, till it got independanc
10. Is there an "International Anthem" ?
11. How far or close USA and USSR are, in terms of time and distance ?
12. Which country in the world has the highest diversity of religions, customs, languages and costumes ?
13. Which is the only country whose name starts with 'O' in English ?
14. Which country has the highest number of republics and nationalities ?
15. Which two countries have shrunk considerably after becoming indepenent state/country due to war losses ?
16. Name three smallest independent countries.
17. Apart from USSR, which country is the biggest in surface area ?
18. Name some independent countries which are not members of U.N. ?
19. Amongst the African countries, which is the biggest ?
20. Which country has the highest number of languages with or without script ?

Answers on page no.37...

****************************************************************************************************

## 1989 TANA FOUNDATION'S YOUTH ACHIEVEMENT WINNER: "MADHAV TADIKONDA" CONGRATULATIONS!!!!!!

Madhav Tadikonda graduating from Morristown High School in Morristown, NJ. was ranked number one out of 420 graduating students. During his junior and senior years he won many awards for scholastic and extracurricular activities. As a junior, he was selected to attend the NJ Governor's School, at the North Jersey Science Fair he won the First Place in Medicine and Health, the Navy Distinguished Award, and the Summer Research Scholarship to Long Island University. As a senior he won four out of ten gold medals in the regional Academic Decathlon contest, the prestigious National Merit Scholarship, Garden State Scholarship, one of the fifteen NJ State Presidential Scholarships, Robert C. Byrd scholarship for academic achievement, and one of the two Telugu Foundation of TANA's Youth Achievement Awards. He will be attending Princeton Univeristy this fall. Madhav is the son of Mr. N. Rao and Ms. Vasu Tadikonda of Morristown, NJ - Life Members of TFAS. TFAS congratulates Madhav for his achievements and wish him success in his endeavours.

****************************************************************************************************

## I DO NOT UNDERSTAND !!!

LAKSHMI R.VADLAMUDI,6th Grade,12 Yrs,West Bloomfield,Michigan

I do not understand!!!
Why people cheat,kill,and do worse things for money
Why people take drugs and hate other people
Why people commit murders
But most of all I do not understand
Why the leaders of all the countries
Get together and destroy all the nuclear plants and bombs
And all that stuff
I do understand that people still have fun
There will always be birth days
That there will always be peace in some part of the world
Most of all I understand that
People will still be going to the Moon, Mars and all the planets.

# Viswam & Associates

*Thoga Viswam*

826 Inman Avenue
Edison, NJ 08820

201-499-9825
201-530-9312

25 Mechanic Street
Red Bank, NJ 07701

---

*Our Financial Services "A-Team"* is a group of experienced advisors dedicated to the responsibility of offering all clients (Personal, Business, and Employer ) quality **Professional, Financial, Investment and Insurance** Services.

We are associated with a large number of **Fine Insurance Carriers and Investment Brokers** such as *Robert W. Baird Co. Inc.*, (*Member of New York Stock Exchange*).

### INSURANCE PRODUCTS

*Life Insurance
*Short Pay Life Plan
*Insured Savings Plan
*Disability Income Plan
*Children's Education Plan
*Health Insurance Plan

### INVESTMENT PRODUCTS

*Stocks, Bonds, Mutual Funds
*Tax Sheltered Limited Partnerships

### RETIREMENT PLANS

*Keogh Plans
*IRA
*Pension Plan
*Profit Sharing Plan
*401(k) Plan
*Funding Options - Securities and CDs*

### ANNUITIES

*Fixed & Variable

- **You can call us with complete confidence that you are getting the best.**
- **Our mission is to enhance the overall financial well-being of our clients.**

---

# CHAND PALACE

## FINE EXOTIC INDIAN CUISINE

Enjoy Authentic Indian Tandoori Entrees Brought Sizzling To Your Table From Our Charcoal Clay Ovens

• SEAFOOD • VEGETARIAN • MEAT DISHES

Prepared With Mild, Medium Or Hot Spices

Rated "VERY GOOD" By The N.Y. TIMES 1987

MasterCard VISA AMERICAN EXPRESS

**539-7433**

79 Washington Street, Morristown
(Route 24 West)

Enjoy Our Special Buffet Lunch
Wednesday & Friday
[redacted]

BRING YOUR OWN WINE

| | | |
|---|---|---|
| **$6.00 OFF**<br>ANY DINNER CHECK For 2 Or More People<br>With Coupon - Limit 1 Per Table<br>Not To Be Combined With Any Other Offers<br>Expires 1988 | **$3.00 OFF**<br>ANY LUNCHEON CHECK ($10.00 And Up)<br>Excluding Buffet<br>With Coupon - Limit 1 Per Table<br>Not To Be Combined With Any Other Offers<br>Expires 1988 | **$3.00 OFF**<br>ANY TAKE-OUT ORDER ($10.00 And Up)<br>With Coupon - Limit 1 Per Table<br>Not To Be Combined With Any Other Offers<br>Expires 1988 |

# క్షేమ విప్పా

........ పూడిపెద్ది శేషుశర్మ .. ATLANTA, GEORGIA

(ఇది కథకాదు. మన దైనందిన జీవితాల్లో మనం ఎప్పుడైనా ఎదురుక్కొనే పరిస్థితి. ఇది జీవితంలోని ఒడిదుడుకుల్లో ఒకటి అని సరిపెట్టుకుంటే జీవితం సాఫీగా సాగిపోతుంది. కానీ, దీన్ని ఒక పెద్ద సమస్యగా భావించి, ఆ సమస్య మన జీవితాల్లోకి రానీయకుండా దూరంగా ఉంచుతే అందువల్ల ఏ పరిణామాలు ఉండవంటారా? రావంటారా?? రానీయక్కుంటారా?? ...... రచయిత్రి)

సాయంత్రం 6 గంటలు కావస్తోంది. ముందురోజు మిగిలిన గిన్నెలు. రాత్రికి ఖాళీ చేద్దామన్న తలంపులో వంటా వార్పూ తలపెట్టలేదు. పిల్లలిద్దరూ హోమ్ వర్క్ అనుకుంటూ పుస్తకాల్లో బుర్రలు దూర్చేశారు. శ్రీవారు అలవాటు ప్రకారం ఏడయితేగానీ యింటికిరారు. ఇదే బెస్టు ఛాన్సు అనుకుని పోర్చ్ మీద చాప వేసుకుని, గోడకు తలగడా పెట్టి, హాయిగా చేరబడి, "ఇండియా అబ్రాడ్" తిరగేయడం మొదలుపెట్టా. ఏప్రెల్ కావడంతో బయట మరీ వేడిగానూ, మరీ చల్లగానూ కాకుండా మనస్సుకు ఆహ్లాదకరంగా వుంది వాతావరణం. ప్రక్కింటి పిల్లలు ఆనందంగా చుట్టుప్రక్కల పరిసరాలతో ఏమీ సంబంధం లేనట్లూ ఒంటినిండా మట్టి పులుముకుంటూ ఆడుకుంటున్నారు. "బ్రతుకంటే వాళ్ళదే" అనుకుంటూ పేపరు కూడా చదవడం మరచి వాళ్ళపై పే చూస్తూ కూర్చున్నాను. "ట్రింగ్", "ట్రింగ్" మని ఫోను మ్రోగడంతో నా ఆలోచనలకు స్వస్తి చెప్పి నాలుగో రింగుకు ఫోనెత్తాను.

"హల్లో" అంటూ నా మామూలు ధోరణిలో పలుకరించా.

"అరుణా! నేను కమలని." అని అవతలి కంఠం బదులిచ్చింది.

"హాయ్ కమలా! ఇదేమిటి! ఈ సమయంలో నువ్వేమిటే! ఫోన్ చేయడమేమిటే! ఏమన్నా న్యూస్ పట్టుకొచ్చావేంటి" కుతూహలంతో అడిగా. కమల కృష్ణమూర్తి భార్య. అతనేమో ఇంటర్నిస్ట్. తను ఎ.టి&టి లో పని చేస్తోంది. సాధారణంగా యింటికి వచ్చిన తరువాత పిల్లలకు స్నానం చేయించి, వంటపని, ఇంటిపనీ అయ్యాక తీరుబాటువుతే ఏ పదిగంటలకో ఫోను చేస్తుంది. మా పిచ్చాపాటీ సాధారణంగా వీకెండ్ లో జరుగుతూంటుంది. అలాంటిది వేళకాని వేళలో పిలిచిందంటే విశేషమే!

"మరేమీ లేదు అరుణా. ఇప్పుడే పిల్లలకు స్నానం చేయించా. కుక్కర్ లో అన్నం పడేశా. బద్ధకంగా వుంది. రాత్రి మిగిలిన టొమాటో పప్పు వంకాయకూర వేసుక తినేస్తాం. పిల్లలకు ఏ హాట్ డాగ్సో పెట్టేస్తా." ఉదాసీనంగా అనిపించింది ఆ గొంతు.

"నీకేమిటే! ఓపిక లేకపోవడమేమిటే!! నాకేదో ఆశ్చర్యంగా ఉంది సుమీ. ఆఫీసులో ఏమయినా అయిందా కమలా?"

"లేదరుణా! ఎలా చెప్పాలో తెలియడం లేదు. గట్టిగా బయటకనాలంటే కూడా గిల్టీగా వుంటుంది. ఎప్పుడు నాకే ప్రాబ్లమ్ వచ్చినా మా ఆయనతో చెప్పేస్తా. ఆయన అర్థం చేసుకుని అనునయంగా మాట్లాడుతారు. దాంతో నాకు మనస్సు వెంటనే బాగయిపోతుంది. కానీ యిది.... యిదిమటుకు మా ఆయనతో చెప్పుకోవడానికి కూడా నాకు ధైర్యం చాలటం లేదు."

"ఏమిటోయ్! ఎవరితోనైనా అఫైర్ సాగిస్తున్నావా! అన్నాతమాషాకే కానీ వెంటనే నాలిక్కరచుకున్నా!

"ఛ! ఊరుకో అరుణా! నా సంగతి నీకు తెలీదా?"

"మరయితే ఏమిటో చెప్పు. చక్కగా ప్రేమించే, అందమైన రాముని చూసిన కళ్ళతో చూసినా సరే, మళ్ళీ మళ్ళీ చూడాలనిపించే డాక్టరు మొగుడూ, లంకంత లేక్ సైట్ యిల్లూ, మంచి ఉద్యోగం, ఆణిముత్యాల్లాంటి యిద్దరు రాలుగాయిలూ.. అన్నీ ఉన్నా నీకు వచ్చిన కష్టం ఏమిటే! నాకంతు పట్టడం లేదు. కొంపతీసి మీ ఆయన మీదేమైనా అనుమానంగా ఉందా." అంటూ సంభాషణ సాగించా.

"కలలో కూడా ఆయనను అనుమానించనని నీకు తెలుసు కదా."

అటు ప్రక్కనుంచి మౌనం.

"మరేమిటోయ్. చెప్పాలనుకుంటే గట్టిగా చెప్పేయ్. లేదా, ఇక్కడి కొస్తే మనిద్దరం ఏ "మాల్" కో పోయి తీరిగ్గా మాట్లాడుకోవచ్చు."

"ఏమిటో అరుణా. ఎలా చెప్పాలో తెలియటం లేదు. ఇవ్వాళ తెల్లవారుఝామున యిండియా నుండి ఫోను వచ్చింది."

"అంతా బాగున్నారా?"

"ఆc బాగానే వున్నారు. కృష్ణ క్రిందటేడాది సిటిజన్‌షిప్ తీసుకున్నారు గుర్తుందా! ఆ వెంటనే వాళ్ళమ్మగారికీ, నాన్నగారికీ గ్రీన్‌కార్డ్‌కు అప్లై చేశారు. వాళ్ళని యింటర్వ్యూకి పిలిచారుట. టికెట్స్ బుక్ చేస్తే ఈ నెలాఖరుకి వచ్చేస్తామంటూ ఫోను చేసి చెప్పారు."

"అదా నీ భయం. వాళ్ళు వస్తే మరీ అంత బెంగపెట్టేసుకుంటావేం!"

"బెంగ కాదు కానీ, ఏం తోచడం లేదు. ఈ దేశంలో చాకలి పని, పనిమనిషి పని, వచ్చటి పని, అన్నీ మనమే చేసుకోవాలి. రోజూ తెల్లారకుండానే లేచి, పిల్లల్ని తయారుచేసి, వాళ్ళని స్కూల్‌కు తీసుకెళ్ళి, వర్క్ చేసుకుని, ఓ యంత్రంలా వుండే నా బ్రతుకు! వాళ్ళొస్తే; వాళ్ళు ఎలా అడ్జస్ట్ అవుతారూ! నేనెలా చూసుకుంటానో అని నాకు భయం అరుణా!

ఇప్పుడు చూడు! మా ఆయనేమో తన ప్రాక్టీసుతో బిజీ! పిల్లలేమో యింకా చిన్నవాళ్ళు. వాళ్ళను పూర్తిగా నేనే చూసుకోవాలి. మా మావగారేమో దగ్గర దగ్గర 70 ఏళ్ళ మనిషి. బాగా మడి, ఆచారం. అంతా పద్ధతి ప్రకారం జరగాలి అని అనుకునే మనిషి. మా అత్తగారి ఆరోగ్యమేమో అంతంత మాత్రం. బ్లడ్ ప్రెషర్ ఎక్కువైనప్పుడల్లా తలనొప్పి అంటూ మంచమెక్కుతారు. అలాంటప్పుడు వాళ్ళకు వేళకళ్ళా ఎలా అమర్చేదీ! ఇంటా బయటా నేనొక్కర్తినే ఎలా చూసుకునేదీ! ఏమిటో! ఎలా జరుగుతుందో!"

"అలాగే జరుగుతుందిలే కమలా! చూడు, ఇండియాలో లాగా, స్టవ్‌కి గ్యాస్ తెచ్చుకోవాలి. కరెంటు పోతుంది. రేషన్‌కార్డు మీద పంచదార, బియ్యం అవీ తెచ్చుకోవాలన్న బాధ లేదు కదా! పైగా వారానికో, రెండువారాలకో కూరలూ, పళ్ళూ తెచ్చుకుంటే సరిపోతాయి. ఇకపోతే, "ఆపద్బాంధవుడు" మన మైక్రోవేవ్ మహానుభావుడున్నాడుగా. వాడు కాసేస్తాడులే. పోతే బద్ధకం అన్నమాట నీ డిక్షనరీలోనే లేదాయె! నువ్వు చెయ్యకపోతే మరెవరు చేస్తారోయ్!" అని ధైర్యం చెప్పా.

"చూడరుణా! అందరి పెద్దవాళ్ళలాగా మా మావగారు ఉదయం వండింది, సాయంత్రం తినరు. మా అత్తగారు ఏమీ అనుకోకపోవచ్చుగానీ, ఆయన మాత్రం యీ విషయంలో మారుతారని నేననుకోను. పోతే, మా అత్తగారికి రోజూ వంట చేసే ఓపిక ఏనాడో పోయింది. అయిదారేళ్ళనుండీ వంటమనిషిని పెట్టుకుని కాలక్షేపం చేస్తున్నారు. ఇప్పుడే నాకు ఉదయం వేళ వంటపని లేకపోయినా, పిల్లలతో ఏరోబిక్స్ చేసినంత పనవుతుంది. దానికి తోడు రోజూ వంటపని తగిలిందంటే ఇక ఉంది నా పని. అంతే కాదరుణా! మా యింట్లో నలుగురన్నల తరువాత పుట్టినదాన్ని. ఒక్కమ్మాయివనీ, అమ్మా, నాన్నా, అన్నలూ ఎంతో గారాబంగా పువ్వుల్లో పెట్టి పెంచారు. ఎంచి ఎంచి మరీ, మంచి ఆస్తిపరుడ్ని, అందగాడినీ, ఒక్కడే ఒక్క కొడుకూ, ఒక్క కూతురూ, ఏ బాదరబందీ ఉండదని, కృష్ణకిచ్చి పెళ్ళి చేశారు. నేనా! పుట్టుమని పదిరోజులు కూడా అత్తమామల దగ్గర ఉండలేదు. ఎప్పుడో చుట్టపు చూపుగా సెలవులకు వెళ్ళడం, మర్యాదగా ప్రవర్తించుకోవడం తప్పితే, వాళ్ళతో ఎప్పుడూ కలిసి వుండలేదు. అలాంటిది, ఆ పెద్దవాళ్ళతో ఎలా మసలుకోవాలో? ఎప్పుడు కోపంలో పొరపాటున ఏం మాట

అంటూనో వాళ్ళేం బాధ పడుతారో, నాకేం విసుగొస్తుందోనని బెంగగా వుంది."

"సరేలే. బెంగగా ఉండడంలో తప్పేం లేదు గానీ, సాధ్యమైనంతవరకు వాళ్ళమట్టుకు వాళ్ళూ, నీవంతకు నీవూ సర్దుకుపోవాలి."

"అది సర్లే గానీ, మొన్న మధ్య గానా పత్రికలోనూ, తెలుగుజ్యోతిలోనూ, అత్తగారివాళ్ళు, ఎక్కడో దూరపు చుట్టం. ముసలాయన యింట్లో దిగి, ఎన్నెన్ని అవస్థలు పెట్టిందో, చదువుతూంటే, ఈ పెద్దవాళ్ళతో, ఈ దేశంలో ఎలా మసలుకుంటామో అన్న సందిగ్ధం నాకు చాలా వుంది అరుణా! వాళ్ళ మడీ, ఆచారం అని రోజూ టబ్బుల్లో బట్టలు నానేసి, బాత్‌రూమ్‌లో రాడ్ మీదే ఆరబెట్టేసి, దాంతో ఆ ముతక వాసనంతా, నేలరాలి, మరకలయిపోయి.. అబ్బ.. తలచుకుంటే నాకు చీకాగ్గా ఉందరుణా! పోనీ ఒక నెలో, రెండు నెల్లో అయితే సరిపెట్టుకోవచ్చు. కానీ అలా కుదిరేటట్టు లేదాయె! ఒక్కగానొక్క కొడుకు గదా! మా దగ్గర సెటిల్ అయిపోదామని వస్తున్నారు. ఏం చేయను. చెప్పరుణా!" అంటూ వాపోయింది కమల.

"నేనో మాట చెప్తాను. ఏమనుకోకు కమలా! నాకు అత్త, మామలు లేరు.. ఈ బాధలు లేవనుకుంటాననుకునేవు! ఇంకొకరితో అయితే పొరపాటునైనా అని ఉండేదాన్ని కాదు. కానీ, నువ్వు క్లోజ్ ఫ్రెండువి కాబట్టి నా ఉద్దేశాలు, నా ఆలోచనలు నీ ముందు విప్పిపెట్టడానికి నాకేమీ అభ్యంతరం లేదు.

చూడు తల్లీ! మన తల్లీ, తండ్రీ వాళ్ళకున్నా, లేకపోయినా, మనకు పెట్టి పెద్ద చేయబట్టే మనం యీ పరిస్థితుల్లో వున్నాం. కాదంటావా! మన తల్లులు, వాళ్ళకి చదువుకుందామని ఆపేక్ష వున్నా సంఘ పరిస్థితులవల్ల చదువుకో లేకపోయినా, 24 గంటలూ యింట్లోనే వుండి, మన భవిష్యత్తు బాగుపడాలని, వాళ్ళ తలమ్ముకున్నైనా సరే, మనకి చదువు చెప్పించి పెద్దవాళ్ళని చేశారు. అవునా! అందుకు ప్రతిఫలంగా వాళ్ళకి మనం 'ఏమిస్తున్నాం అంటావూ! ఈ దేశం వచ్చి, ఊహించలేనంత త్వరలో ఈ దేశ ఆచార వ్యవహారాలకు అలవాటు పడిపోయి, మనం ఎంతగా మారిపోతున్నామో తెలుసా! ఒక ప్రక్క మన మతం, సంస్కృతి పెంపొందించసాగాలి అని కొట్టుకుపోతున్నాం! కానీ ఎలా చెప్పు. మన దేశ సాంప్రదాయిక పద్ధతులలో ముఖ్యమైనది ఉమ్మడి కుటుంబం. ఇదిగో నన్ను తప్పు పట్టకు. అన్నదమ్ములు కలిసి వుండటం కాదు నేను చెప్తున్నది. ఆ పద్ధతి నేనెప్పుడూ సపోర్ట్ చేయను. ఒకరి భార్యతో, ఇంకో ఆవిడకు పడక వాళ్ళ సంపాదనలలో తేడా వుండి, ఈర్ష్యా, ద్వేషాలతో కొట్టుకుపోవడం మనం చూశాం! నేను చెప్పేది, వయస్సు మీరిపోతున్న తలిదండ్రులను పంచక్రింద చేర్చుకుని చివరి కాలంలో వాళ్ళ అవసరాలను తీరుస్తూ, వాళ్ళ బాగోగులు చూసే పద్ధతి. ఆ వ్యవస్థ మన సంస్కృతికి వెన్నెముకలాంటిది. అలాంటిది ఒక్క "జెనరేషన్" నిండకుండానే మనం యింతగా మారిపోయి, పెద్దవాళ్ళని ఒక భారంగా ఆలోచించి, వాళ్ళను దూరంగా వుంచడం న్యాయం అంటావా! ఇదా మన సంస్కారం?

నిజమే! నేను కాదనడం లేదు! ఒక మనిషికి యింకోడు చేరితే మనస్పర్థలు వస్తాయి. మాటకు మాట అనుకోవడం సహజం. కానీ, పెరుగుతున్న పిల్లలకు, తలిదండ్రులకు మనస్పర్థలు లేవంటావా! నీ కూతురు చేసే పనులు నీకు నచ్చని రోజున నువ్వు ఆ పిల్లని బయటకు గెంటుతావా? ఇకపోతే భార్యాభర్తలకు ఎప్పుడూ వుండనే వుంటాయి ఏవో వాదోపవాదాలు. కానీ, అంతమాత్రాన విడిపోరే! అలా విడిపోతే అది సమంజసం అంటావా? మాటామాటా అనుకుని మళ్ళీ కలిసిపోతారే! అలాగే పెద్దవాళ్ళతో కూడానూ!

వాళ్ళకు అడుగులకు మడుగులొత్తి, పాదపూజ చేసి, వాళ్ళ పాద ధూళిని నెత్తిన వేసుకోమని చెప్పడం లేదు నేను. ఒక్క మాటలో చెప్తా. మీ అత్తగారు వస్తున్నారనుకో! నువ్వెంత బాధ పడతావా? పడవే! ఎందుకంటే ఆవిడతో నీవు బోరవగా, నీ మనస్సులో ఉన్నది చెప్పెయ్యగలవు. ఆవిడ ఏదైనా పొరపాటు చేస్తే గట్టిగా కసురుకునైనా చెప్పగలవు. అవునా! అలాంటప్పుడు మీ అత్తమామలకు కూడా నువ్వొక కోడలిగా కాకుండా, ఒక కూతురిగా మసలుకొని, వాళ్ళ చేత వీలయినంత యింటి పనులూ అవీ చేయించుకుని, వాళ్ళను బయటి వాళ్ళలా కాకుండా, ఇంట్లో నీ కుటుంబ సభ్యులుగా భావిస్తే, నువ్వనుకున్నంత కష్టాలు ఉండకపోవచ్చునేమో.! అలా చేస్తే నీ కాపురం, మూడు పువ్వులూ, ఆరు కాయలూ అవుతుందని నీకు నేను గ్యారంటీ యివ్వడం లేదు. కానీ ప్రయత్నించమని చెప్తున్నాను.

ఇంకో విషయం! నీ చిన్నతనం నీకు జ్ఞాపకం లేదూ! మీ బామ్మ మీద ఎన్నో జోకులు చెప్పావు. ఆవిడ లేకుండా నీ చిన్నతనం ఊహించుకో! చాలా బోరు కొట్టదూ! నీకొచ్చిన సంస్కృతం, తెలుగు కవిత్వం, అంతా మీ తాతయ్య వల్లే అంటూంటావు. గుర్తుందా! ఆయనే లేకపోతే, నీ ఈ పరిజ్ఞానం ఈ నాడు నీ సొత్తు అయి వుండేదంటావా?

పిల్లల వ్యక్తిత్వం, పరిపక్వంగా, పరిపూర్ణంగా అవ్వాలంటే గ్రాండ్ పేరెంట్స్ అవసరం ఎంతైనా ఉందోయ్! అంతగా వాళ్ళు అర్థం చేసుకోకుండా ప్రవర్తించారనుకో! అప్పుడు నువ్వు, మీ ఆయనా ఆలోచించుకుని వాళ్ళను తిరిగి పంపేయడంలో తప్పుందని నేను అనుకోను,

ఏయ్ పిల్లా! ఉట్టినే లెక్చరిచ్చి నిన్ను బోరు కొట్టిస్తున్నాననుకోకు. ఆవేశంలో నా మనసులోని మాటలన్నీ బయటకు కక్కేశా! సర్లే. దాన్ని గురించి విపరీతంగా బాధపడిపోకుండా, హాయిగా పడుకో! ఎలా జరుగవలసింది అలాగే జరుగుతుంది." అని బై చెప్పి ఫోను పెట్టేశా.'

"Mom! What was it? I have never seen you giving sermons like that" అంటూ మా సుపుత్రుడు వంటింట్లోకి రావడంతో నా ఆలోచనలను కట్టిబెట్టి వంటపన్లో పడ్డా.

చూస్తుండగానే నెలరోజులు ఇట్టే గడిచిపోయాయి. ఆ రోజు బుధవారం. పని వేగంగా ముగించుకుని, ఇంటికొచ్చేస్తూ, కమలా వాళ్ళ అత్తమామలెలా వున్నారో చూద్దామని బయలుదేరా.

"ఏమ్మా! అరుణాంటే నువ్వేనా!" అంటూ ఆప్యాయంగా తలుపు తీసి పలుకరించారు మావగారు.

సోఫా మీద బామ్మగారి వళ్ళో ఒకరు, ప్రక్కన ఒకరు కూర్చుని పెద్ద కళ్ళేసుకుని ఆవిడ చెప్పే కథను ఆసక్తిగా వింటున్నారు మనవలిద్దరూ.

"వచ్చావా అరుణా! రామ్మా. పనినుండి వచ్చినట్టున్నావ్. కాస్త కాఫీ చేసి యివ్వమంటావా?" అంటూ వంటయింట్లోకి దారి తీశారు కమల అత్తగారు.

"ఏం అక్కర లేదండీ! మీకెందుకంత శ్రమ. ఊరికే పలకరించి పోదామని వచ్చాను." అన్నాను.

"పరవాలేదమ్మా! ఆ మైక్రోవేవ్‌లో ఎలా వేయాలో మా కమల నేర్పిందమ్మా. ఎంతసేపు! ఇట్టే ఒక నిముషంలో అయిపోతుంది!" అంటూ క్షణంలో కాఫీ కలుపుకొచ్చిందావిడ.

"ఇంతకీ మీ ఆరోగ్యం ఎలా వుంటుంది?" ఏమనాలో తెలియక అన్నా.

"బాగానే వుందమ్మా. ఇక్కడ అన్నీ చాలా ఖరీదని వస్తున్నప్పుడే, ఓ ఆరు నెలలకి సరిపడ్డ ప్రెషరు మాత్రలు పట్టుకొచ్చా.

మా డాక్టరు గారు చెప్పినట్లూ ఉప్పు లేకుండానే తింటున్నాను. ప్రస్తుతానికి బాగానే వుంది లే. అయినా సుందరమ్మగారూ! దేశం కాని దేశం. మాకా వెళ్ళే ఏళ్ళేగాని, వచ్చే ఏళ్ళు కావాయె. కాస్త ఆరోగ్యం జాగ్రత్తగా చూసుకోవాలిగాని, లేకపోతే కొడుకూ, కోడలూ ఎంత బాధపడతారు చెప్పు. వాడు మా మీద మమతతో, గౌరవంతో ఇంత దూరం, ఇంత ఖర్చు పెట్టి తీసుకవచ్చినందుకు, మాకు వీలయినంతవరకు, వున్నన్నాళ్ళకు, వున్నన్నాళ్ళుగా తోడుగా వుండాలిగాని - లేకపోతే ఎలా కుదురుతుందమ్మా! అందుకే మా బాబాయిగారికి ఎప్పుడూ గుర్తు చేస్తుంటాను. ఈ యిళ్ళు గాలిపెట్టెల్లాంటివి. మీ యిష్టం వచ్చినట్లు మనదేశంలోలా వాడుకోకండి అని. పూర్వం నుండి చేసేవారుగాని, ఇప్పుడు వయస్సు మీద పడుతూండిగా చెప్పింది అర్థమవుతోంది." అన్నారు నిండుగా నవ్వుతూ.

"పిల్లలివ్వాళ స్కూలుకు పోలేదా?" అడిగా.

"ఎందుకమ్మా. పెద్దవాళ్ళయినా నిండని పిల్లలకు ఎందుకు చెప్పూ ఆ నర్సరీ! ఉట్టినే డబ్బుపోయడమే గాని, వాళ్ళు చదువు చెప్తారా ఏమైనా! అందుకే మొన్న సోమవారం నుండి మాన్పించేయమని చెప్పా! మరో వంట పిల్లలు రారాయె. అయినా వాళ్ళు నాదగ్గర బాగా అలవాటు అయిపోయారు సుమా!" మనుమళ్ళని జాగ్రత్తగా చూసుకుంటున్నానన్న తృప్తి ఆవిడ కళ్ళల్లో స్పష్టంగా కన్పిస్తోంది. అలా మాట్లాడుతూ అక్కడే కొంత గడిపేశా.

"సరే, ఇక బయలుదేరుతానండీ" అంటూ లేస్తూంటే తలుపు తీసుకుని లోపలికి వచ్చింది కమల.

"వచ్చేవా కమలా, ఎలావుంది పని" అంటూ వంటింట్లోకి వెళ్ళి, కాఫీ గబగబా కలుపుక పట్టు కొచ్చేరు వాళ్ళత్తగారు.

"హాయ్, కమలా! నేనిక యింటికి వెళ్ళాలి. నువ్వు తొరికగా కూర్చొని కాఫీ త్రాగు." అంటూ కమల ముఖంలోకి చూశాను, ఆమె కళ్ళల్లోని భావాల్ని అంచనా వేస్తూ.

"సరే! Thanks అరుణా" అంటూ చిన్నగా హాయిగా నవ్వింది కమల

———— x ————



26.6.89

శ్రీ మురళీ గారికి

నా కుమారుడు చి. బాలకృష్ణ కిడ్నీ వ్యాధితో గత కొద్ది సం. వత్సరములుగా బాధపడుచుండెను. వైద్యులను సంప్రదించగా కిడ్నీ మార్పుడుకు ఆపరేషను చేయవలెనని [illegible] C.M.C. వెల్లూరు హాస్పిటలు నందు ఆగష్టు 21 న జరుగుటకు నిర్ణయించినారు. ఇందుకు సుమారు 90,000 రూపాయలు ఖర్చగునని తెలియజేసినారు.

నా కుమారుడు 10వ తరగతి ప్రథమ శ్రేణిలో ఈ సం వత్సరము పాసు అయినాడు. నాకు ఒకే ఒక సంతానము. ~~[illegible]~~ ఆపరేషను [illegible] ఆర్థిక పటిమ లేని వాడనగుటచే ఈ విధముగా ఉత్తరముల ద్వారా పలుమంది సహాయము అర్థించుచున్నాను. నేను Food Corporation లో సాధారణ గుమాస్తాగా జీవనము గడుపుచుంటిని. మీరు మీ మిత్రులు ఎంత చిన్న మొత్తము సహాయము చేసినను కృతజ్ఞుడనై వుందును.

ఆంధ్ర జ్యోతి [illegible] మీ [illegible] ఈ విధముగా [illegible] భగవంతుడని [illegible] సహాయమును [illegible] సహాయము [illegible] ప్రార్థన.

నాచరినామా.

L.S.MURTHY
25 SANTINAGAR
MADRAS-600 039
INDIA

ఇట్లు
భవదీయుడు
లంకా సత్యమూర్తి

శ్రీ/శ్రీమతి

7/21/89.

మీ [illegible] నాకు ఇండియా నుంచి వచ్చిన ఒక ఉత్తరం [illegible] శ్రీలంక [illegible] నాకు తెలియదు. [illegible] విశ్వాసంతో నాకు తోచిన సాయం [illegible] సాయం చేస్తూ, తెలిసిన మరికొందరిని కూడా సాయం [illegible] కోరుతున్నాను. [illegible] C.M.C. Hospital Vellore [illegible] ఇంతవరకు సాయం చేసినవారి పేర్లు

సుబ్బారావు/సువర్ణ చందూరి : $100.00 / రామచంద్రరావు/శైలజ యర్రమిల్లి : $100

రాజేశ్వరి/శివరామారావు [illegible] : $50.00

[illegible] తోచిన సాయం చేయగలరు [illegible] చికిత్స [illegible] శ్రీ సత్యమూర్తి గారికి [illegible] పంపించ వలసినది.

ఇట్లు
మురళి

నా అడ్రసు:

MURALI CHANDURI
191 E FAIRFIELD DR
CLAREMONT, CA. 91711
(714) 625 5810

| ADDITIONAL CONTRIBUTIONS RECEIVED | |
|---|---|
| [illegible] RAMBHATLA | $25.00 |
| PRASAD PALAKODETY | $25.00 |
| SITA RAMBHATLA | Rs 250 |
| MAHALAKSHMI / SAVITRI RAMBHATLA | $100.00 |
| JYOTHI / SARMA TAMMALA [illegible] | $100.00 |

పై ఉత్తరాలు మా కార్యాలయానికి చేరినవి. లోటు మానవుని సహాయార్థం మన యావజ్జీవ సభ్యులు, శ్రీ మోంభలాషి, రచయిత శ్రీ చందూరి మురళిగారు చేస్తున్న ఈ సహాయానికి మా యందరి తోడ్పాటు అవసరమని మనవి చేస్తున్నాను. మీకు తోచిన విధంగా ఈ నిధి సేకరణకు సహాయపడండి

———— కిదాంబి రఘునాథ్

ఇచ్చిపుచ్చుకోవడాలు లేకుండా సంఘజీవనం వుండుట అసహజము.

—శామ్యూల్ జాన్సన్

ఎన్నో సంవత్సరాల
అనుభవంతో

**I A T A**

**With Best Compliments From**

*"For a fare deal ........" dial*

"మీ ప్రయాణ సౌకర్యాలకు, వసతులకు మమ్మల్ని సంప్రదించండి. మీ రక్షణే మా కర్తవ్యం"...................

## SKYLINE INTERNATIONAL TRAVEL CORP.

307 East 44th. Street Suite 514
New York, N.Y. 10017

*All domestic and International Travel.*
*Prompt and Excellent Service.*
*Competative Air Travel Fares.*

*For more information please call:-*
*Mr. VIVIAN*
*Chairman*

*Tel : 212-573-9016*
*212-370-9392*
*Telex : (ITT) 4941370*
*(answer back) SKYLINE*

---

718-899-5959

OPEN SEVEN DAYS A WEEK

# ALI ENTERPRISES

# AUDIO VIDEO OUTLET, INC.

**73-08 37TH AVENUE, JACKSON HTS. NY 11372**

**TV'S, VCR'S, MAJOR APPLIANCES, ETC. (110-220 VOLTS)**

**RETAIL . WHOLESALE . EXPORT**

**MAIL ORDERS EXECUTED PROMPTLY**

BIGGEST EXPORTER OF 220 VOLTS APPLIANCES TO INDIA

SPECIAL DISCOUNTS FOR TFAS MEMBERS

# పాచికలు

సత్యాగ్ని



"అస్సలాము-అలైకుమ్"

"వాలెకుమ్ సలామ్" బియ్యం చెరుగుతున్న చేట తటాలును క్రింద పెట్టి పైట చెరుగు తలమీద కప్పుకుందామె. ఆదరాబాదరా లేచి అడ్డుగోడలను అడ్డం చేసుకుని నిల బడింది. ఇంతకు ముందు విన్న గొంతే అనిపించింది.

అయితే చూసిం తర్వాత కాని అర్థం కాలేదు. షేరూ భయ్యా అని. సుమారు అయిదేళ్ళ క్రితం ఓసారి చూసిందతణ్ణి. తన్ను తండ్రివద్దకు తీసుకుపోడానికి వచ్చినాడు. అప్పుడు అమ్మ చెప్పింది మీ అన్నయ్య షేర్ ఖాన్ అని. ఆ తర్వాత తిరిగి ఇప్పుడే చూసింది.

"బాగున్నావా షహనాజ్" వేదనతో పలకరించాడతను. ఆమె తలదించుకుంది. ఉలుకు పలుకు లేదు.

"బావ ఇంకా ఇంటికి రాలేదా?"

కన్నీళ్ల నిండిన చూపుల్తో జాలిగా అతని వైపు చూసింది. అతను కూడా బాధగా ఆమె కళ్లలోకి చూచాడు. ఇద్దరి మధ్య అనురాగం తొణికిసలాడింది. తీయని అనుభూతి క్షణ కాలం ఆలోచనల్లో ముంచెత్తింది.

"అమ్మా నీ పెళ్లి విషయం నాన్నకు తెలియ జేయలేదు. అసలు మీరు ఈ వూరొచ్చిందే నాన్నకు తెలీదు. ఇటీవల ఒక స్నేహితుడి ద్వారా మీ విషయం తెలిసిందట. నేను కూడా ఆర్నెల్లుగా వ్యాపారపరంగా హైదరాబాద్ లోనే వుంటున్నాను. మొన్ననే ఇంటికొచ్చాను. వివరాలు చెప్పి నీతో మాట్లాడి రమ్మన్నాడు నాన్న."

గద్గద స్వరంతో "నాన్న బాగున్నాడా" అంది.

"బీ.పి., షుగర్ ఎక్కువైనాయమ్మా! డాక్టరు ఇంట్లో నుండి ఎక్కడకు కదలకూడదన్నాడు."

"వదినా, పిల్లలూ క్షేమంగా వున్నారు కదా!"

"అల్లా దయవల్ల అందరూ క్షేమమే!"

"బాధలో నుండి కొంచెం తేరుకుందామె. అక్కడున్న చిన్న తరహా పట్టె మంచం మీద జమకాణం పరిచింది. కూర్చో అన్నయ్యా ఇప్పుడే "చా" తెస్తానని అడ్డగోడ చాటుకు పోయింది.

షేర్ ఖాన్ నింపాదిగా ఒకసారి ఇల్లంతా కలయ చూశాడు. రెండంకణాల పెంకుల హవేలి. అంకణం మధ్య అడ్డుగోడ వుంది. భార్యా భర్తలిద్దరే వున్నట్లుంది అనుకున్నాడు. ఇంతలో ఆమె "చా" తెచ్చి అందించింది. టీ కాదుగదా చెల్లెలి ప్రేమాభిమానాలు రుచి చూసినట్లుంది షేర్ ఖాన్‌కు.

"అన్నయ్యా! నువ్విక్కడికి తప్పక వస్తావని అమ్మ చాలా సార్లు చెప్పింది. ఎటూ ఆమె ఇంటికి నువ్వు పోవుగదా. ఇక్కడికొచ్చినప్పుడైనా చూడాలని కుతూహలపడుతూంది. వచ్చినప్పుడు కబురు చెయ్యమని పదేపదే చెప్పింది. అమ్మగారిల్లు ఇక్కడికి దగ్గర్నే వుంది. ఉండు. పక్కింటి అమ్మాయిని పంపించి పది నిముషాల్లో పిలిపిస్తాను" అంటూ సంతోషంగా బయటకి పోబోయింది షహనాజ్.

"షహనాజ్" ఆవేశంగా అరిచాడు షేర్ ఖాన్. ఆ పిలుపు కాళ్లకు బంధం వేసినట్లు గతుక్కున ఆగిపోయిందామె. కంగారుగా అతనివైపు చూసింది. అతని ముఖం క్షణంలో ఎర్రబారింది. మెల్లగా లేచి సగం తాగిన చాయ్ కప్పను అడ్డగోడమీదుంచాడు. తల అడ్డంగా త్రిప్పుతూ "వద్దు...వద్దు షహనాజ్ వద్దు' అన్నాడు.

"అన్నయ్యా!" అంటూ ఆశ్చర్యంగా అతన్ని సమీపించిందామె.

"నేనామెను చూడలేను. షహనాజ్ చూడలేను. నన్ను క్షమించు...వెళ్లొస్తాను" ఎందుకో అతనక్కడ వుండలేకపోయాడు. రెండు చేతులు ముఖానికి అడ్డు పెట్టుకుని భోరున ఏడుస్తూ బిరబిరా వెళ్లిపోయాడు.

షహనాజ్ నివ్వెరపోయి అతను వెళ్లిన వైపు చూస్తూ వుండిపోయింది.

* * * * *

భర్త రెండుమూడు మార్లు పిలిస్తేగాని ఈ లోకంలోకి రాలేదు-షహనాజ్. అతన్ని చూస్తూనే పైటతో కన్నీళ్ల ఒత్తుకుంటూ లోపలికి వెళ్లిపోయింది. ఆమె పరిస్థితి అర్థం కాక ఆలోచిస్తూ తానూమెల్లగా ఇంట్లోకి ప్రవేశించాడు అబ్దుల్లా. పెండ్లయి నాలుగు నెలలు దాటింది. ఆమె మనస్తత్వం మింగుడుపడక తికమకపడుతున్నాడు. ఎప్పుడూ పరధ్యానంగా దేన్నో ఆలోచిస్తూ వుంటుంది. గట్టిగా మందలిస్తే ఆ రోజంతా వుపవాసం చేస్తుంది. కన్నీరు మున్నీరుగా యేడుస్తూ వంటా వార్పూ అనుకోకుండా కూర్చుంటుంది. తనకు రెండో పెళ్లి కాబట్టి అయిష్టంతో అట్లుందెమోనని చాలాసార్లు కలత చెందాడు. తొలి భార్య ముగ్గురి బిడ్డల్ని తనకప్పజెప్పి వెళ్లిపోయింది.

పట్టుమని 35 సంవత్సరాలు కూడా లేవు. తనకు రెండవ వివాహం చేసుకోక తప్పలేదు. అగ్రికల్చరల్ ఆఫీసులో అటెండర్ వుద్యోగం. రెండవ పెళ్ళయినా చాలా సంబంధాలు వచ్చాయి. పేదింటి పిల్లయితే వదుగుతుందని పైసా కట్నం లేకుండా 'నిఖ్కా" చేసుకున్నాడు. ఎర్రగా, సన్నగా పుత్తడి బొమ్మను మరపించేటట్లుంది షహనాజ్. తన సంసారంలో ఆనందం పండిపోతుందని ఎంతో ఆశపడ్డాడు. కొత్త పెళ్ళి కూతురు సంతోషాన్ని పాడుచేయకూడదని చాలా జాగ్రత్త వహించాడు.

మొదట్లో భార్యకి పుట్టిన ముగ్గురు పిల్లల్ని చెల్లెలు ఇంటి దగ్గర దిగబెట్టాడు. ఆమెను సంతోష పెట్టి తన వశం చేసుకోవాలని విశ్వ ప్రయత్నం చేస్తున్నాడు. కొంత మంది పెద్దలు చెప్పినట్లు అన్ని దర్గాల చుట్టు ప్రదక్షిణలు చేయించాడు. లెక్కకు మించి వైద్యుల వద్ద రకరకాల మందులు, తాయెత్తులు ఇప్పించాడు. చాలా మంది ముసలమ్మలతో ఆమె చెవుల్లో మంత్ర వృష్టి కురిపింపచేశాడు. కొత్తరకం బట్టలు, సరికొత్త సినిమాలు ఎన్నో మరెన్నో అయినా ఫలితం యెడ ముఖం పెడముఖంగానే వుంది.

మిఠాయిపొట్లం, మల్లెపూలు మంచంమీద పెట్టాడు. పరిష్కారం అంతుబట్టక ఆలోచనల్లో మునిగిపోయాడు. షహనాజ్ చాయ్ తెచ్చింది.

అందుకుంటూ...

"ఎందుకట్లున్నావు. ఆరోగ్యం బావు లేదా! చికాకుగా అడిగాడు

"ఇంతకు ముందే మా అన్నయ్య వచ్చి పోయినాడు" అబ్దుల్లా ఆశ్చర్యపడ్డాడు.

"మీ అన్నయ్య వచ్చాడా! నిజమా!" అంటూ సగం చాయ సాసర్లో పోసి ఆమె కందించాడు. ఆమె తల అడ్డంగా త్రిప్పుతూ అక్కడి నుంచి పోబోయింది.

''మరి నేనొచ్చిందాకా వుండమని చెప్ప కూడదూ!''

''చెపుదామనుకున్నాను. కానీ మధ్యలో మా అమ్మ మాట''... ఒక్కసారి దుఃఖం ముంచెత్తింది ఆమెను. ఏడుపు మాటలన్నీ పెగల నివ్వలేదు. కొద్ది సేపయ్యాక బియ్యం చేటెత్తుకుని లోపలకికి వెళ్లి పోయింది. అబ్దుల్లా అడ్డగోడకు వీపు ఆనించి మంచం మీద కూర్చున్నాడు. చీకటి నిండుకున్న భవిష్యత్తులో మార్గం కోసం ఆలోచిస్తున్నాడు!

* * * *

పగలు పది గంటల పొద్దెక్కినా పళ్లు కూడా తోముకోలేదు షహనాజ్. రోజులు గడిచే కొద్ది బ్రతుకు మీద రోత పెరిగిపోతోంది.

తన సంసార జీవితాన్ని గూర్చి పేర్చు కున్న కలలన్నీ పేక మేడ లైనాయి.

అబ్దుల్లా చాలా మంచివాడు!

కానీ, అతనిపట్ల మనసులో చెలరేగిన అసంతృప్తి వదిలిపెట్టడం లేదు.

ఎంత సన్నిహితం కావాలన్నా పొసగనీడం లేదు. హృదయంలో ఏదో కొరత వెనక్కు ఈడుస్తూనే వుంది. పాపం రాత్రి తనతో కలసి భోం చేయమని బలవంతపెట్టాడు. చాలా సేపు బతిమాలు కున్నాడు. నువ్వు తినకుంటే నాకూ వద్దని భీష్మిం చాడు. ఏం చెప్పినా తాను సరే అన్లేకపోయింది. అతను కూడా వస్తుపడుకోక తప్పలేదు.

బాగా పొద్దుపోయిన తర్వాత చాప మీదున్న తన్ను మంచం మీదకి రమ్మన్నాడు. రెండు మూడు సార్లు పైట చెరగులాగాడు. కానీ తాను అతీ గతీ చెప్పలేదు.

ఏమనుకున్నాడో ఏమో తర్వాత తన జోలికి రాలేదు.

మమతలు గుబాళించనిదే మనుషులు దగ్గర కావడంతో తృప్తి లేదనుకుంది. అది ఆమె మనస్తత్వం!

తెల్లవారి తనకు మెలకువ రాకముందే లేచి వెళ్లిపోయాడు అబ్దుల్లా. బహుశా అలిగి వుంటాడు. అయినా ఇదేమీ కొత్తకాదు. నాలుగు మాసాలుగా నిత్యం జరుగుతున్న తతంగమే! అయితే ఈ దినం తన మీద అమ్మకు కంప్లయింట్ చేశాడు. పొద్దున్నే వచ్చి ఆమె చిర్రుబుర్రులాడి పోయింది. నీ ప్రవర్తన మార్చుకోకుంటే తలాక్ (విడాకులు) ఇస్తానన్నాడని బాధపడింది. ఆ మాట వింటే మనసు బెదిరి పోతుంది షహనాజ్‌కు. పాడులోకం తోటివారి బాధల్ని గూర్చి ఏ కొంచెమూ పట్టించుకోదు. తన సుఖం కోసం ఇతరుల్ని ఏమైనా చేస్తుంది. నిజం తెలుసుకోకుండానే నిందలు, అభాండాలు కుమ్మరి స్తుంది. తన అయిష్టతకు కారణం చెప్పమని చాలా సేపు నిలదీసింది అమ్మ. ఏం చెప్పాలి. చెబితే తన బాధలు ఎవరు తీరుస్తారు!

* * * *

మధ్యాహ్నం మూడు గంటలుదాటినా భోజనానికి రాలేదుఅబ్దుల్లా. ఈ దఫా గట్టిగా కోపగించుకున్నాడను కుంది షహనాజ్. ఇంకెప్పుడూ ఇంటికి రాడేమో!ఆ మాటనుకున్నప్పుడు మనసు కళవళపడింది. ఆత్రుత కొద్ది గుమ్మంలో నిల్చుని అతని కోసం చాలాసార్లు ఎదురు చూసింది. కూరగాయలు మాత్రం పక్కింటి అబ్బాయితో పొద్దున్నే పంపించాడు. పనుంటే మధ్యాహ్నం రానని ముందే చెప్పేవాడు. మరెందుకు రాలేదు. ఇప్పుడేం చేయాలి? ఏమీ పాలుపోలేదామెకు. ఇంతకు ముందు ఎన్నోసార్లు ఇట్లాగే అయింది. కానీ ఇంతగా మనసు ఎప్పుడూ ఆరాటపడలేదు.

''షహనాజ్ తాతయ్యకు కాళ్ళుకడుక్కోడానికి నీళ్ళివ్వు!?''

ఉలిక్కిపడింది షహనాజ్. అబ్దుల్లాతోపాటు దావూద్ తాతయ్య కూడా నిల్చుని వున్నాడు.

వెంటనే ''అస్సలాము - అలైకుమ్'' అంది.

''వాలేకుమ్ సలామ్'' అంటూ తాతయ్య ముసి ముసిగా నవ్వాడు. తాతయ్యను చూసి మనసు గతుక్కుమంది. తలాక్ విషయం మాట్లాడేందుకు వచ్చినాడేమోనని చీకాకుపడింది. దావూద్ తాత య్యంటే ఆ వూర్లో పెద్ద గౌరవం. వయసు డెభ్భై పైబడి వుంటుంది.రెండు సార్లు హజ్ యాత్ర చేశాడు. ముస్లింల మతపరమైన సమస్యలన్నీ చాలా వరకు ఆయనే పరిష్కరిస్తుంటాడు.

భోజనానంతరం తాంబూలం వేసుకుంటూ నింపాదిగా కూర్చున్నాడు తాతయ్య. ముఖ్యమైన విషయాలు మాట్లాడాలి తన్ను కూడా త్వరగా భోం చేయమన్నాడు. భయం భయంగా నాల్గు మెతుకులు మింగింది. తాతయ్య మంచం వద్ద చాప వేసుకుని వినయంగా కూర్చుంది. అబ్దుల్లా కూడా తలకు కర్చీపు కట్టుకుని తాత పక్కన కూర్చున్నాడు. తాత ఏం చెపుతాడోనని చెవులు రిక్కపెట్టింది షహనాజ్.

''చూడమ్మాయి ఇంతకు మునుపే నీకు అన్ని విషయాలు చెప్పాను. ఇక మిదట బుద్ధిగా మసులు కుంటానని ఆ రోజు మాటిచ్చావు. కానీ, ముందు కంటే మరీ మంకుతనం పెరిగిపోయిందని బాధ పడుతున్నాడు అబ్దుల్లా. ఇప్పుడు నేనడిగే వాటికి మనసులో ఏదీ దాచుకోకుండా చెప్పు. నీకు ఇష్టమై నట్లే నిర్ణయం తీసుకుంటాను'' క్షణం సేపుతాతయ్య కళ్ళలో చూసి సరే అన్నట్టు తలూపింది షహనాజ్.



''ఇట్లడుగుతున్నందుకు మరోలా అనుకోకు. పెళ్ళికి ముందు నీవు ఎవరినన్నా ప్రేమించి వుంటే నిర్భయంగా చెప్పు. నీతో ఖులా (భార్య, భర్తకు విడాకులిచ్చు సంప్రదాయం) ఇప్పించి అతనితోనే వివాహం జరిగేట్లు చూస్తాను'' షహనాజ్‌కు తల తిరిగిపోయింది. తాతయ్య అట్లంటాడని ఆమె ఊహించలేదు. కోపంగా తాతయ్య వైపు చూసింది.

''ఫర్వాలేదు చెప్పు బేటీ. ఏం భయపడకు అన్నిటికి అల్లా వున్నాడు'' అంటూ ధైర్యం చెప్పాడు తాతయ్య.

''నానాజీ'' బాధగా అరిచింది ఆమె. ఆవేశంతో వుక్కిరి బిక్కిరియై బుసలుకొట్తూంది. ఆమె చేతుల్లో వున్న జీవిత భాండాన్ని ఏం చేస్తుందోనని వుత్కంఠతో చూస్తున్నాడు అబ్దుల్లా. నిదానంగా బాధనూ, ఆవేశాన్ని దిగమింగింది షహనాజ్.

''నాకు తెలుసు తాతయ్యా! ఇప్పుడు మీరన్న మాటలు కొత్తవేమీ కావు. పెళ్ళయిన పది రోజులకే అనేసింది అబ్దుల్లా చెల్లెలు. తన అభిప్రాయాన్ని తప్పకుండా అన్నయ్యకు కూడా చెప్పి వుంటుంది. ఏం చేయను తాతయ్యా. నేను దురదృష్టవంతురాల్ను'' బాధగా శూన్యం లోకి చూసింది.

''బాధపడకు బేటీ,అన్నీ అల్లా చూసుకుంటాడు'' ఓదార్పుగా అన్నాడు తాతయ్య.

''ఇంతకు వచ్చి వూరుకోవడం మంచిది కాదు చెపుతాను తాతయ్య'' అంది.తాతయ్య, అబ్దుల్లా చెవు లప్పగించి వింటున్నారు. ''నేను మూడు మాసాలు పసిపిల్లగా వున్నప్పటి మాట. అమ్మ శీలాన్ని శంకించి తలాక్ చెప్పారట నాన్న. ఇద్దత్ డబ్బు మూడు (భార్యను వదిలిన భర్త భరణం) వందల పాతిక చెల్లించి చేతులు దులుపుకున్నారు. నిర్దాక్షిణ్యంగా బయటకి గెంటివేశారు. పది సంవత్స రాల అన్నయ్యను అక్కడే వదిలేసింది అమ్మ. నన్ను తీసుకుని తన సొంత వూరు చేరిందట. కొంత కాలం తిండి తిప్పలూ గడిపాడు మామయ్య.

మీ ఓటు మన తె.శ.సం.కు వేయండి

INDO PAK GROCERIES

(An Indian Grocery Store in Parsippany Area)

FULL LINE OF INDIAN GROCERY
FRESH VEGETABLES EVERY WEEK

AND

VIDEO MOVIES: Telugu, Tamil, Hindi & Malayalam

*******************************************

OPEN SEVEN DAYS A WEEK

*******************************************

Store Hrs: Mon to Sat: 9.30 AM to 7.00 PM
Sun : 9.30 AM to 2.30 PM

+++++++++++++++++++++++++++++++++++++++++++

GREEN HILL SHOPPING CENTER
C/O CARD & GIFT BOX
160 PARSIPPANY ROAD
PARSIPPANY, NJ 07054

(201) 887-4777


**THE TELUGU FINE ARTS SOCIETY, Inc.**

( A TAX EXEMPT AND NOT FOR PROFIT CORPORATION )
77 Hillcrest Avenue, Morristown, NJ 07960

తెలుగు కళాసమితి

TELUGU FINE ARTS SOCIETY

MEMBERSHIP APPLICATION FORM
19___( NEW/RENEWAL)

MEMBER: MR/MRS DR/MS ____________________ (LAST) ____________________ (FIRST)

SPOUSE: MR/MRS DR/MS ____________________ (LAST) ____________________ (FIRST)

CHILDREN/ DATE OF BIRTH ____________________ ____________________

ADDRESS: ____________________ NO./STREET/APT.NO.
____________________ CITY/STATE/ZIP CODE

PHONE: ____________________

OCCUPATION: ____________________ MEMBER'S ____________________ SPOUSE'S

I DO NOT HAVE ANY OBJECTION TO PUBLISH MY NAME/SPOUSE'S NAME/ CHILDREN'S NAMS/CHILDREN'S AGES/ADDRESS/PHONE No/MY OCCUPATION/ SPOUSE'S OCCUPATION IN YOUR ANNUAL MEMBERSHIP DIRECTORY.

(PLEASE STRIKE OUT UNWANTED ITEMS)

DATE____________ SIGNATURE____________

MEMBERSHIP: ( ) LIFE $125/YR ( ) FAMILY $20/YR
( ) SINGLE $15/YR. ( ) STUDENT $10/YR.

CHILDREN ABOVE 18 YEARS AND WORKING SHOULD OBTAIN SEPARATE MEMBERSHIP.

PLEASE MAIL CHECKS WITH THE APPLICATION FORM TO, TFAS C/O RAMAKRISHNA CHALIKONDA, 1650 OHIO AVE NORTH BRUNSWICK, NJ 08902. (201) 937-6991

Children of the members automatically becomes members of the TELUGU YOUTH ASSOCIATION.

● "నాన్నారూ! బహుభార్యాత్వాన్ని మనదేశంలో ఎందుకు విషేధించారు?"

"విన్ను నువ్వు రక్షించుకోలేనప్పుడు చట్టం విన్ను రక్షిస్తుంది బాబూ!"

## పాఠకలు — ముగింపు

ఆయన పేదవాడట. ఎంత కాలం భరించుకో గలదు. తప్పదని ఆయన సహించుకున్నా ఆయన భార్య వొప్పుకోలేదు. బంగారంవంటి భర్తకు ద్రోహం చేసింది మా ఆడ కూతురనింది. అమ్మలక్కలంతా చెవులు కొరుక్కున్నారు. మా కొంప మీద పడి మమ్మల్ని బాధిస్తుందని ఒకటే గొడవ చేసేదట. కష్టాల కడగళ్ళు మోస్తూ అట్లే కొంత కాలం గడిపింది. వాళ్ళ గొడవలతో విసిగిపోయాడు మామయ్య. చెల్లెలు కేవేవో నూరిపోశాడు.

ఒక రోజు నమ్మించి ఆమెను బొంబాయికి తీసుకుపోయాడు. అక్కడొక దారిన పోయే దానయ్య కప్పగించి తన పీడ విరగడ చేసుకున్నాడు. ఆ రోజు నుంచి మగవాళ్ళ దగా-దౌర్జన్యం ఆమెను క్రూరంగా వెంటాడాయి. మల్లెపువ్వు మాదిరి నలిపివేశారు. విధిలేక ఒకటే... రెండూ... మూడు చేతులు మారవల్సివచ్చింది. నాకు పది సంవత్సరాల వయసప్పుడు ఇప్పుడున్న తన్నే తీసుకుని ఈ వూరొచ్చింది. మా అన్నయ్య నన్ను తీసుకెళ్ళాలని వచ్చినాడు. నాకు వూహ తెలిసినప్పటి నుంచి మా నాన్నను చూడలేదు. మధ్యలో రమ్మంటే తల్లిని వదలిపెట్టి పోలేక పోయాను.

కొంతకాలం తరువాత బతకలేక తిరిగి బొంబాయి వెళ్ళిపోయాము. సంవత్సరం క్రితం వరకు అక్కడే వున్నాము. ఒకరోజు మేమున్న ప్రాంతంలోని గుడిశె లన్నీ కూల్చివేశారు కార్పొరేషన్ వాళ్ళు. నన్ను బొంబాయిలో పెండ్లి చేసివ్వడం అమ్మకిష్టం లేదు. ఆ సాకుతో మమ్మల్ని తీసుకుని మళ్ళీ ఈ వూరొచ్చింది. వాళ్ళు రెక్కలుముక్కలు చేసుకుంటే గాని నా పెళ్ళి కాలేదు. ఇంత వరకు కన్న తండ్రిని చూసే భాగ్యానికి నోచుకోలేదు నేను. కన్న తల్లి ముఖం చూడనంటే చూడనంటున్నాడు అన్నయ్య. తల్లి వంటిదే కూతురని నెత్తిన నోరెట్టుకుంది ఈ పాడు లోకం. తల్లిపాలు వదులుకున్న తరువాత కన్న తండ్రి తన బిడ్డను తీసుకుపోవాలంటుంది మన ధర్మం. ఆ పని మా నాన్న చేసివుంటే ఈ రోజు నేను కోటీశ్వరుల అమ్మాయిని. కోరినంత బంగారం ఇచ్చి నన్ను అందల మెక్కించేవారు. ఒక్క స్త్రీ ఎన్ని నిక్కాలైన చేసుకోవచ్చునంటుంది మన సంప్రదాయం. కానీ, ఈ సంప్రదాయవాదులే నన్ను కులట కూతుర్ని చేసి ఆడిపోసుకుంటున్నారు.

ఇప్పుడు చెప్పండి నానాజీ. పెద్దలుచేసిన తప్పులకు నా జీవితం బలికాలేదా! బాధ హృదయాన్ని దహించి వేస్తున్నా నేను అబ్దుల్లాకు సుఖాన్ని ఇవ్వాల్సిందేనా! హృదయం లేని బొమ్మగా ఆయన కోర్కెలు తీర్చడ మేనా నా పని. ఆ పని చేయకుంటే నాకాయన తలాక్ ఇస్తాడా! ఇది మీకు ధర్మమని తోస్తే నాక్కూడా తలాక్ ఇపించండి నానాజీ!

హృదయం పగిలి దుఃఖం పొంగువారింది షహనాజ్‌కు. భరించుకోలేక తాతయ్య కాళ్ళ మీద పడి భోరున ఏడ్చింది. తాతయ్య కళ్ళుచెమ్మగిల్లాయి. ఆమె బాధల గాథ విని తలాడిస్తూ వీపు నిమురుతున్నాడు. ఇదంతా విని నిశ్చేష్టుడయ్యాడు అబ్దుల్లా.

"మన ప్రవక్త తలాక్ ఇవ్వడం మంచిపని కాదన్నాడమ్మా. స్వార్థాలకు, స్వప్రయోజనాలకు దాన్ని వుపయోగించ కూడదని ఆయన అభిమతం. బలమైన కారణాలువుంటే తప్ప తలాక్ జోలికి పోకూడదమ్మా. ధర్మాలు ఆచరించే ప్రతి ఒక్కరూ బాధ్యతలు కూడా విస్మరించరాదు" అణుకువతో చెప్పాడు తాతయ్య.

అబ్దుల్లా మెల్లగా లేచి షహనాజ్ భుజాలు పట్టుకుని తాతయ్య పాదాల మీద నుంచి లేపాడు.

"ఈ పట్నంలో మీరందరూ దాతగా ఆకాశానికెత్తిన షావుకార్ మదీనాఖాన్ మా తండ్రి" అంది ఆమె మెల్లగా!

ఆ... అంటూ దిగ్భ్రాంతి చెందారు వాళ్ళిద్దరూ!

తన బాధంతా వాళ్ళకు చెప్పడంతో మనసు కొంచెం తేలికపడిందామెకు.

కొంచెంసేపు నిశ్శబ్దం నిండుకుంది!

"తప్పకుండా మీ తండ్రిని ఇక్కడికి తెస్తానమ్మా! నా మాట నమ్ము" భరోసా ఇచ్చాడు తాతయ్య.

"నన్ను క్షమించు షహనాజ్. ఇంకెప్పుడూ నీ మనసు నొప్పించను. గతాన్ని పీడకల వలె మర్చిపో. అల్లా సాక్షిగా నువ్వు నా సర్వస్వం" అంటూ ఆమె చెయ్యి పట్టుకున్నాడు అబ్దుల్లా.

ఒకర్నొకరు గాఢంగా చూసుకున్నారు. ఆనందంతో ఇద్దరి ముఖాలు వికసించాయి.

సంతోషంతో ఊగిపోతూ "ఆమీన్... ఆమీన్ (తథాస్తు)" అన్నాడు దావూద్ తాతయ్య.

◆

# Mukkavilli & Company, P.C.

## Certified Public Accountants

- Audits, Reviews & Compilations
- Financial Planning
- Tax Planning
- Minimizing Personal and Business Taxes
- Tax Return Preparation for Individuals, Partnerships and Corporations
- Computerized Accounting Services
- Small and Emerging Business Services

143-02 Laburnum Avenue
Flushing, New York 11355
(718) 358-4361

# CONVIENIENT ONE STOP SHOPPING

VISIT Sugar Tree Plaza-Oak Tree Rd. Edison, N. J.
& FIND EVERYTHING YOU NEED FOR YOUR TRAVEL TO INDIA.

## VIRANI JEWELER'S

WEDDING SETS • NECKLACES
BRACELETS • BANGLES •
CHAINS • RINGS • TOPS

24kt GOLD BARS, COINS,
BANGLES, KARAS & CHAINS

*All our products are fully guaranteed!*

548-4111

## Jesal Sari

LATEST IN FASHION
SARIS
PUNJABIS
MENS SUITING
30%-50% off
ON SELECTED ITEMS

548-4110

## EDISON APPLIANCES

House of 110/220 Volt Appliances

Digital Tape
Conversion Lab.
PAL-NTSC-SECAM
& Vice Versa
Special:$18.99
per Tape.

494-8040

DIRECTIONS: FROM N.J. TURNPIKE, RT 1&9 & RT 287 Go to Parkway, then get off on Exit 131 Right turn (Rt 27 South) > Traffic light, right turn > 1st light left>Pass Shop Rite traffic light, drive about ¼ mile on right side, SUGAR TREE PLAZA

1692 Oak Tree Road Edison, NJ




**"There is no equal to these in all the worlds to captivate people — charity, friendship, compassion towards beings and sweet words."**

**—Subhashita**

MADRAS WOODLANDS

Management Welcomes

# ALL OF YOU.

**MADRAS WOODLANDS**

***The Legend Is Back***

Watch out for the reopening of
Madras Woodlands
in the Big Apple (N.Y.) near U.N.

# పౌరాణిక కథలు

ప్రయాగ రామకృష్ణ

రోహిణీ కుమారుడూ, యశోదా తనయుడూ పెరిగి పెద్దవారవుతున్నారు. ఒక రోజు యశోద చిన్ని కృష్ణయ్యకు పాలిచ్చి, ముద్దాడి, దిష్టితీసి ఆడుకునేందుకు ఆట వస్తువులు ఇచ్చింది.

కృష్ణయ్య అవి తాకలేదు.

ఆవులించి కన్నులర మూశాడు.

యశోదకు అప్పుడు ఆ చిన్న నోటిలో భువన భాండాలు కనిపించాయి. సృష్టి మొత్తం కళ్ళ ముందు కదిలింది. యశోద ఆశ్చర్య పోయింది.

తరువాత తేరుకుని కృష్ణయ్యను చేతుల్లోకి తీసుకుని ఉయ్యాల తొట్టిలో పడుకో బెట్టింది. జోలపాడి నిద్ర పుచ్చింది.

ఒక రోజు యాదవ పురోహితుడైన గర్గుడు నంద వ్రజానికి వచ్చాడు. పరమ తపోనిధి అయిన ఆ ఆచార్యునకు నంద యశోదలు, రోహిణి భక్తిపూర్వకంగా అతిథి

## బలరామకృష్ణులు

పూజలు చేశారు.

సత్కారాల య్యీ అయ్యాక "మహాత్మా! జ్యోతిశ్శాస్త్ర పాండిత్యంలో మిమ్మల్ని మించిన వారు లేరు. భూత భవిష్యత్ వర్తమానాలు తెలిసిన విజ్ఞులు మీరు. మాకు పెద్దలు. మీరే ఈ చిన్ని బిడ్డ లిద్దరికీ సంస్కారాలు జరిపించాలని నా కోరిక" అన్నాడు నందుడు బల రామ కృష్ణులిద్దర్నీ చూపించి.

నందుని ప్రార్థన అంగీకరించి గర్గుడు రోహిణీ కుమారునకు బలరాముడనీ, యశోదా పుత్రునకు కృష్ణుడనీ పేర్లు పెట్టాడు.

"రోహిణీ కుమారుడు తన గుణాల ద్వారా ప్రజలకు ఆనందాన్ని కలిగిస్తాడు. అందుకనే ఇతనికి నేను 'రాముడు' అని నామకరణం చేసాను. కాలక్రమాన ఈ చిరంజీవి అత్యధిక బల సంపన్నుడవుతాడు. వీరుడు, ధీరుడు అవుతాడు. ఆ కారణాన ఇతన్ని 'బలుడు' అని కూడా పిలుస్తారు. యాదవులందర్నీ సమభావంతో చూస్తూ అందర్నీ ఒకే విధంగా ఆదరిస్తూ వుంటాడు కాబట్టి ఇతనికి 'సంకర్షణుడు' అన్న పేరు కూడా వ్యాప్తిలోకి వస్తుంది.

"ఇక యశోదా తనయుని విషయానికి వస్తే ఈ చిన్నారి గడచిన మూడు యుగాల్లోనూ మూడు రకాల రంగులు శ్వేత, రక్త, పీత వర్ణాలు ధరించి అవతరించాడు. ఇప్పుడు నల్లవాడై పుట్టాడు. అందుకని ఇతనికి 'కృష్ణుడు' అని నామకరణం చేస్తున్నాను. ఇతను మొదట వసుదేవుని ఇంట పుట్టాడు. ఆ రహస్యం తెలిసిన ప్రాజ్ఞులు ఇతనిని 'వాసుదేవుడు' అని కూడా పిలుస్తారు. ఈ కృష్ణయ్య ముందు ముందు అనేక అద్భుత కార్యాలు చేస్తాడు. అనేక వింతలు ప్రదర్శిస్తాడు. అది కారణంగా ఇతనిని ఇంకా అనేక పేర్లతో పిలుస్తారు. ఇతను దుర్జనులను శిక్షిస్తాడు. సజ్జనులను రక్షిస్తాడు. ఇతని వల్ల ధర్మ ప్రతిష్ఠాపన జరుగుతుంది. ఇతనివల్ల మీరూ, గోపకులూ, గోకులం



యావత్తూ ఎన్ని కష్టాలెదురైనా అవలీలగా అధిగమించగలుగుతారు. ఇతనిని పెంచి పెద్ద చేయడమే మహా అదృష్టం. ఆ అదృష్టం మీకు దక్కింది. అది మీ పూర్వజన్మ సుకృతం.

పూర్వం అరాచకం ప్రబలిన ఒక సమయంలో ఈ మహానుభావుణ్ణే ఆశ్రయించి అనుగ్రహం పొందిన ఎందరో మహర్షులు, సాధువులు అసాధువులను అవలీలగా జయించారు. ఇతని పట్ల భక్తిభావం గలవారినీ ఇతని దయకు పాత్రులైన వారినీ, ఇతనిని ఆరాధించే వారినీ, ప్రేమించే వారినీ, ఇతనిని కొలిచే వారినీ యెటువంటి శత్రువులైనా, ఎంతటి బలవంతులైనా ఏమీ చేయలేరు.

నందా! మరొక విషయం. ఈ చిన్నారి సామాన్యుడు కాడు. విశేష ప్రతిభ గలవాడు. గుణ గణాల్లోనూ, అధికార ఐశ్వర్యాలలోనూ, కీర్తి ప్రతిష్ఠలలోనూ, భోగానుభవంలోనూ ఇతను సాక్షాత్తూ శ్రీహరికి సముడని పించుకుంటాడు. ఇతని చర్యలన్నీ చూపరులకు వింతగా వుంటాయి. ఈ బిడ్డవల్ల మీ జీవితాలు తరిస్తాయి. మీ బ్రతుకులకు ధన్యత కలుగుతుంది. ఇతనిని మీరు కంటిని రెప్ప మాదిరి కాపాడుకోవాలి" అని చెప్పి గర్గుడు వెళ్ళిపోయాడు. నందుడు పరమానంద భరితుడయ్యాడు. బలరామకృష్ణులు ఆట పాటలతో వ్రేపల్లెకు కొత్త వెలుగు తెచ్చారు. కృష్ణుడి అల్లరి మరీ ఎక్కువైంది.

ఆవుదూడలు తోకలు పట్టుకుని అటూ ఇటూ లాగి వాటిని వేధించడం, ఇరుగు పొరుగు ఇళ్ళలో దూరి గోపికలు దాచుకున్న పాలూ, పెరుగూ, వెన్నా తను తిన్నంత తిని, మిగిలింది తన స్నేహితులకు పంచి పెట్టటం, కట్టి వున్న దూడలను వాటి తల్లుల దగ్గరకు వదలడం, ఆడపిల్లల్ని ఏడిపించడం మొదలైన అల్లరి పనులు చేయటం మొదలు పెట్టాడు.

కృష్ణయ్య అల్లరి కోపం తెప్పించినా అతనిని తలుచుకోకుండా, అతనిని చూడకుండా వ్రేపల్లె వాసులు ఒక్క క్షణం కూడా వుండలేక పోయేవారు.

గోపికలకు అతని ఆటపాటలు మహదానందంగా వుండేవి. కృష్ణయ్య చేష్టలు వాళ్ళకు గిలిగింతలు పెట్టేవి. ఆలుమగలు పడుకుంటే వాళ్ళకు తెలియకుండా ఆమె జడను అతని కొప్పుకు కట్టేశేవాడు. రాత్రిళ్ళు ఇళ్ళల్లో జొరబడి ఉట్టి మీద వున్న పాలు, పెరుగు తాగేవాడు. అతని చుట్టూ ఎప్పుడూ ఓ పది మంది సహవాసగాళ్ళుండేవాళ్ళు. అందరూ అల్లరి వాళ్ళే. వాళ్ళందరికీ నాయకుడు కృష్ణయ్య. కన్నెపిల్లలు కవ్వాలేసుకుని మజ్జిగ చిలికి వెన్న తీస్తుంటే వెనకగా పోయి బానలో వున్న వెన్నంతా ఆరగించేవాడు. ఎంతకీ బాన నిండటం లేదేమిటని గోప కన్యలు బుగ్గలు నొక్కుకునే సరికి బాన చాటున కృష్ణయ్య నక్కేవాడు.

ఒకసారి చిన్ని కృష్ణయ్య ఇలాగే దొరికిపోయాడు. గోపెమ్మ తెడ్డుతీసి కొట్ట పోయింది. తటాలున కృష్ణయ్య ఎడంచేత్తో ఇంత వెన్న తీసి ఆమె ముఖాన కొట్టి పారిపోయాడు.

పిల్లలంతా చప్పట్లు కొట్టారు.

ఊరి అమ్మలక్కలంతా యశోద ఇంటికొచ్చి కృష్ణయ్య అల్లరి మితిమీరుతోందని దీనంగా మొర పెట్టుకున్నారు. బాలకృష్ణుని దుడుకుతనం గురించి కథలు కథలుగా చెబుతున్న గోప స్త్రీలను చూసి విస్మితురాలైంది యశోద.

ఇంతలో కొందరు గోపికలు చిన్ని కృష్ణణ్ణి బంధించి తీసుకు వచ్చారు.

ఆ సమయాన కృష్ణయ్య యశోద ఒడిలో పడుకుని హాయిగా నిద్రపోతున్నాడు.

గోపికలు తల్లి ఒడిలో బాలకృష్ణుడు నిద్రపోతూండడం చూసి తాము బంధించి తీసుకు వచ్చిన కృష్ణయ్య కనపడక పోవడం గ్రహించి ఆశ్చర్యపోయారు. యశోదకు కూడా ఇదంతా మాయలా వుంది.

ఒడిలోని దివ్య మంగళ రూపుణ్ణే, లీలామానుష విగ్రహుణ్ణే ఒళ్ళంతా నిమిరి గుండెలకు హత్తుకుంది. 'దొంగ పిల్లడు' అని బుగ్గ గిల్లి గోపకన్యలు వెళ్ళిపోయారు.

## సదుద్దేశమే!

ముద్దాయి : నిజానికి నేను దొంగను కానండి! ఆయనదగ్గర అప్పు తీసుకుంటుంటే అన్యాయంగా పట్టుకున్నారండి!

జడ్జి ; అదేమిటి? అప్పు తీసుకుంటుంటే పట్టుకున్నారా-! కాస్త వివరంగా చెప్పండి!!

ముద్దాయి : అయ్- మరేనండి అప్పు తీసుకుంటుంటేనే పట్టుకున్నారండి! ఐతే, ఆ టయానికి ఆరు నిద్రోతున్నారండి! పెద్దాయనగదా- నిద్ర సెడగొడితే బావోదని, ఆ తరవాత సెబ్దావన్న సదుద్దేశంతో ఆరి పర్సులో డబ్బు అప్పుగా తీస్తుంటే సటుక్కున పట్టేసుకున్నారండి....!



# ఇందుప్రియ - (గత సంచిక తరువాయి)

## పాటిబండ్ల విజయలక్ష్మి

ఎంత పిచ్చిగా ప్రేమిస్తున్నాడీ కృష్ణ. యింతటి ప్రేమికుడు దొరికీ అతన్ని పొందలేకపోవడం, ఇందు అవివేకమే. శ్రీమంతుడు, విద్యావంతుడు, అందగాడూ అయిన కృష్ణను వివాహం చేసుకోడానికి ఏ మధ్య తరగతి ఆడపిల్ల అయినా ఎగిరి గంతేసి అంగీకరించేది. అది తన అదృష్టమని పొంగిపోయేది. తనతో ఏమంది ఇందూ: అతని ప్రేమ నిజమైనదే అయితే అతను నాకోసం అలాగే వుండిపోవాలి కదా! చూద్దాం ఎంతకాలం నిరీక్షిస్తాడో. ఒకవేళ నిరీక్షించగలిగి, నా పరీక్షలో నెగ్గితే నేను తారనై పేరు ప్రఖ్యాతులు డబ్బు ఎన్ని సంపాదించినా, ఈ కృష్ణ మెళ్ళోనే వరమాల వేస్తాను సరేనా, అంతవరకు నోరు మూసుకో. మరి యిక నా పెళ్ళి గురించి మాట్లాడకు" అని అంత్యక్రియం రోజే హెచ్చరించింది. మళ్ళీ ఈ రోజు కృష్ణముందు ఆ టాపిక్ ఎత్తానని కోపంగా వెళ్ళిన్నానో కూడా తెలీకుండా ఏదేదో వాగేశాను. బాధపడ్డావా? అని అడుగుతున్న ఇందుప్రియ చేయి తన చేతిలోకి తీసుకొని మృదువుగా సర్దుతూ.

"ఫర్వాలేదు ఇందూ! నువ్వు నన్ను అన్నందుకు నాకేం బాధ లేదు. మన స్నేహం అంత చిన్న విషయాలకు సడలిపోయేంత చిన్నది కాదు. నువ్వన్న మాటలకు నేనేం బాధపడలేదు. కానీ నీ పాలకం చూసే రాత్రంతా నిద్రపోయినట్లు లేదు, ఇదే ఆలోచిస్తూ పడుకున్నావేంటి?" అంటూ చిరునవ్వు నవ్వుతున్న వసుధ వాళ్ళో తల పెట్టుకొని లాన్‌లోకి అలాగే వొరిగి పడుకుంటూ.

"వసూ! అబ్బ! యిప్పటికి నా మనసు కుదుటపడింది. నువ్వన్న మాటల్లో సగమే నిజం రాత్రంతా నిద్రపోలేదు. కానీ కారణం ఈ విషయంకాదు. నా వసూకి నేను సర్దిచెప్పుకోగలనన్న ధైర్యం నాకు వుంది. ఇంట్లోవాళ్ళ పోరే ఎక్కువైంది. నేను మద్రాసు వెళ్ళేవిషయం పెద్ద చర్చనీయాంశమైంది. ఇంట్లో నాన్నగారికి ఇష్టంలేదు. అన్నయ్యకీ ఇష్టంలేదు. ఆఖరికి చెల్లాయ్ రాధకూడా నాకు నీతులు చెప్పడానికి తయారైంది ఇక పోతే అమ్మ ఒక్కతే నన్నర్థం చేసుకొని ప్రోత్సహిస్తోంది. ఏది ఏమైనా పరీక్షలవ్వగానే నేను మద్రాసు వెళ్ళడం ఖాయం. నీ సహాయ సహకారాలు ఎలాగూ వుంటాయి. ఇక కృష్ణతోకూడా నా అభిప్రాయాలు చెప్పి, వీలైతే అతని సహాయం అడగాలి. నిన్నటి నా ప్రవర్తనకి అతను.... ఇందు మాట పూర్తిచేయలేకపోయింది.

"ఇందూ! నిన్నటి నీ ప్రవర్తనకి అతను చాలా బాధపడ్డాడు నిజానికి అంత మంచి స్నేహితుడు మనకున్నాడని చెప్పుకోడానికి మనం గర్వపడాలి. ఇంకో విషయం చెప్పనా, అతను నిన్ను మనస్ఫూర్తిగా ప్రేమిస్తున్నాడు నువ్వంగీకరిస్తే నిన్ను వివాహం చేసుకోవాలనుకుంటున్నాడు. ప్రేమించడానికి పెళ్ళాడటానికి, ఓ ఆధునిక యువతి కోరుకునే అర్హత లేకాకుండా, అందమైన మనసుకూడావున్న కృష్ణ నిన్ను పెళ్ళాడాలనుకోవడం నీ అదృష్టం. నీ వెర్రిమొర్రి ఆలోచనలతో అంతటి అదృష్టాన్ని కాలదన్నుకొంటున్నావన్నదే నా బాధ, నిజం చెప్పు ఇందూ! నీకు కృష్ణ అంటే యిష్టంలేదా? నువ్వతన్ని మనసారా అభిమానించటం లేదా?"

ఐదు నిముషాలు మౌనంగా గడిచిపోయాయి. ఇందు లేచి కూర్చుని లాన్‌లో ముందుకు వంగి గడ్డిపరకలు లాగుతూ కూర్చుంది. మళ్ళీ వసుధే నిశ్శబ్దాన్ని భంగం చేసింది.

"చెప్పు ఇందూ! నిజంగా మన స్నేహానికి ఏమాత్రం విలువ యిచ్చేదానివైనా, ఈ క్షణంలో నీ మనసేమిటో చెప్పు? ఏదీ దాయకు మన స్నేహంమీద వొట్టేసి అడుగుతున్నాను.

కళ్ళెత్తి వసుధవైపు చూసిన ఇందుప్రియ కళ్ళనుంచి నీళ్ళుకారి లాన్‌లో పడ్డాయి.

"వసూ! దయచేసి కృష్ణ గురించి నన్నేమీ అడక్కు.... నా మనసేమిటో నాకే తెలీడంలేదు. ఒక్కోసారి అతనంతటి స్నేహితుడూ, ఆత్మీయుడూ మరెవరూ లేరనిపిస్తుంది. మరుక్షణంలో నా ఆశయం, నా జీవితలక్ష్యం నా కళ్ళముందు కదలాడుతాయి. ఇంక అప్పుడు కృష్ణను గురించి ఆలోచించటానికి మనసొప్పదు. అతనంటే నాకు చాలా యిష్టం. ఆ యిష్టాన్నే ప్రేమన్నా నాకభ్యంతరం లేదు. కానీ అతనితోటిదే నా జీవితం, అనే స్థితికి నేను రాలేను. బహుశా యిదకముందుకూడా అలా అనుకోను కారణం జీవితంలో నేనో లక్ష్యసిద్ధికోసం ఎదురుచూస్తున్నాను. దానికి అడ్డుగా వచ్చేవాళ్ళెంత ప్రియమైన వాళ్ళైనా, ఆత్మీయులైనా వాళ్ళను నిర్లక్ష్యం చేయడానికి నేను వెనుకాడను కృష్ణలాంటి ఆత్మీయుడు, అంతటి స్నేహితుడు నాకీ జన్మలో మరొకరు తారసపడకపోవచ్చు. కానీ నేను వెళ్ళబోయే ప్రపంచం, అతి అందమైన సినీ ప్రపంచం. పెళ్ళిచేసుకుని నీలా ఆదర్శగృహిణిగా వుండాలనుకుంటే నువ్వన్నట్లు కృష్ణ నన్ను వరించడమనేది అదృష్టమైన విషయమే. మరే అమ్మాయైనా అలాంటి అందమైన అవకాశాన్ని జారవిడుచుకోడానికి యిష్టపడకపోవచ్చు కానీ నేను.... నేను అందరిలా సాధారణ జీవితం గడపాలనుకోవడంలేదు. నా జీవితానికో సార్థకత, ఓ గుర్తింపు కావాలి. అది కృష్ణ భార్యగా అంతటి గొప్పింటి కోడలుగా వుంటేరాదా? అని నువ్వడగవచ్చు. లేదు. అప్పుడు నేను కృష్ణ భార్యగా, వాసుదేవరావుగారి కోడలుగా గుర్తింపబడతానేగానీ, నాకో వ్యక్తిత్వం, నాకో ప్రత్యేకత వుండవు. అందుకే నేనీరోజు కృష్ణతో క్లియర్‌గా మాట్లాడదామనుకుంటున్నాను.

అనవసరంగా అతనిలో ఆశలు పెంచటం నా అభిమతం కాదు. నా మనసూ, నా లక్ష్యం సినీ ప్రపంచంవైపు ఎలా తిరుగుతున్నాయో అతనికి వివరంగా చెబుతాను. కృష్ణ అర్థం చేసుకుంటాడన్న నమ్మకం నాకుంది అర్థం చేసుకోలేకపోతే అతను నిజమైన స్నేహితుడే కాదనుకుంటాను. నన్ను ప్రేమించడం, అభిమానించడమే నిజమైతే అతను నా ఉన్నతిని కోరాలి. నా సంతోషమే తన సంతోషంగా భావించగలగాలి" అంటూ ఆవేశంగా మాట్లాడుతున్న ఇందుప్రియవైపు నిశితంగా చూస్తూ.

ఇందూ! ఆవేశంలో అందిన అదృష్టాన్ని చేజేతులా వదులుకుంటున్నావేమో! భావి జీవితంలో అందుకు పశ్చాత్తాపపడాల్సి వస్తుందేమో! అన్న భయంతో, బాధతో నేను నీకిన్నివిధాల చెప్పవలసి వచ్చిందే కానీ, నీ మనసు నొప్పించాలని కాదు నీ భవిష్యత్ అంతా వెండి తెరమీదే ఆధారపడి వుందని నువ్వనుకుంటే నీ ప్రయత్నాన్ని ఆపి. నీ అభివృద్ధికి ఆటంకంగా నిలవాలని నేనేకాదు, కృష్ణకూడా అనుకోడు. విష్ యూ ఆల్ ది బెస్ట్" అంటూ లేచి గబగబా వెళ్ళిపోతున్న వసుధవైపే చూస్తూ అలాగే గడ్డిపరకల్ని లాగుతూ కూర్చున్న ఇందుప్రియ దూరంగా కనిపించిన కృష్ణను చూసి చేయి ఊపింది. ఏమైనాసరే ఈ రోజు కృష్ణతోకూడా మాట్లాడాలి. తన మనసేమిటో అతనికి అర్థమయ్యేలా చేయాలి.

దగ్గరగా వచ్చిన కృష్ణవైపు నవ్వుతూ చూసి

"కూర్చో కృష్ణా!" అంది

చిన్నగా నవ్వుతూ గడ్డిలో కర్చీఫ్ పరచుకొని కూర్చుంటూ

"నిన్నర్థం చేసుకోవడం చాలా కష్టం ఇందూ" అన్నాడు.

"ఎందుకలా అంటున్నావు" చిన్నగా అడిగిన ఇందువైపే చూస్తూ

"నీకు తెలీదా ఎందుకంటున్నానో! ఎప్పుడు ఆదరిస్తావో ఎప్పుడు విసిరి కొడతావో అర్థంకాదు. నిన్నటికి నిన్న నిప్పులు కురిపించావు ఈ రోజు నవ్వుతూ మాట్లాడుతున్నావు. నిన్నెలా అర్థం చేసుకోవాలి మరి. అంతటితో ఆపేసిన కృష్ణ ముఖంలో ఆవేదనగా చూసిన ఇందుప్రియ తేలిగ్గా నవ్వేస్తూ

"అబ్బకృష్ణా! మరీ అంతటి విషాదాన్ని నటించకు నాకు భయమేస్తోంది" ఆ మాటతో దెబ్బతిన్న కృష్ణ బాధగా చూశాడు ఇందువైపు.

"ఇందూ! నేను.... నేను నటిస్తున్నానా? ఎందుకిలా అర్థమయి కావట్లు నటించి, నన్ను పిచ్చివాణ్ణి చేస్తున్నావు? నాకు నటన యిష్టమేకానీ అది స్టేజివరకే పరిమితం. ఇది జీవితం, జీవితంలో నటించడం ఎవ్వరికీ మంచిది కాదు. నిన్ను సూటిగా చెప్పాలంటే.... నిన్ను నాలో భాగంగానే ఎందుకుంటున్నాను. నువ్వులేని జీవితాన్ని గురించి ఆలోచించలేకపోతున్నాను. నువ్వంగీకరిస్తే నిన్ను నా అర్థాంగిగా చేసుకోవాలని మనసారా కోరుకుంటున్నాను నాకు డొంక తిరుగుడుగా చెప్పడం చేతగాదు. అందుకే సూటిగా అడుగుతున్నాను నీ అభిప్రాయమేమిటి? నిన్న వసుధ అడిగినప్పుడు ఎందుకలా కోపగించుకున్నావు? అదంతా వసుధమీద కోపమా నామీద కోపమా? చెప్పు ఇందూ?" అలా అడుగుతున్న కృష్ణ కళ్ళలో కనిపించిన ఆవేదన ఇందును కొద్దిగా చలింపజేసినా, అది కనబడనీయకుండా కప్పి పుచ్చుకుంటూ

చిన్నగా నవ్వేసింది ఇందు.

"నాకు సమాధానం కావాలి ఇందూ! అంటున్న కృష్ణవైపు కళ్ళెత్తి చూసిన ఇందు చాలా స్థిరంగా నిబ్బరంగా సమాధానమిచ్చింది.

"కృష్ణా! నాకు యిప్పట్లో పెళ్ళి చేసుకునే అభిప్రాయం లేదు. నీకో అలాంటి ఆశలు కల్పించి వుంటే క్షమించు నాకెవ్వరిమీదా కోపం లేదు. నామీద నాకే కోపం, కోరిక ఎంత బలంగా వున్నా నాకు అందరూ ఎదురు నిలిచి ఎన్నాళ్ళుగానో నా మనసులో పెరుగుతుంటూ వచ్చిన

ఆశయాన్ని అందకుండా చేస్తారేమోనన్న భయం, బాధ. ఏమైనాసరే నటనే నా జీవితం కావాలి. జీవితంలో నటిగా ఒక సమున్నత స్థానాన్ని సాధించాలి. అంతవరకూ నేను విశ్రపోను" అంటున్న ఇందువైపే చూస్తున్న కృష్ణ మెల్లగా, మృదువుగా గంభీరంగా చెప్పడం మొదలెట్టాడు.

"ఇందూ! నేనో మాట చెప్పనా? కోపగించుకోకుండా నే చెప్పేది విను. స్టేజీమీద నటించటం ఎవరైనా నటించవచ్చు, కాకపోతే దానికి కొంత సాధన, పట్టుదల కావాలి కానీ అదే జీవితంలో నటించాలంటే అందరికీ సాధ్యంకాదు. అది నేర్చుకుంటే వచ్చేదికాదు జీవితంలో నటన ఓ భాగంగా ఉండవచ్చేమోకానీ. "నటనే" జీవితం కాకూడదు.

అందువల్ల అన్నీ అరిష్టాలే. అసలైన ఆదరణా, ఆప్యాయతలకు ముఖం వాచిపోతారు. ఆత్మీయులంతా అందులోనూ కృత్రిమత్వం చోటు చేసుకుంటే మనిషి మనుగడకు అర్థం లేకుండా పోతుంది. నా ఫ్రెండ్ ఒకడిలాగే సినిమా పిచ్చిలో పడి ఏదీ సాధించలేకపోగా. చివరికి అయిన వాళ్ళందరినీ పోగొట్టుకున్నాడు. వాడు చివరికి ఆత్మహత్య చేసుకొని, బ్రతుకు ముగించుకున్నాడు "

"నేనంత పిరికిదాన్ని కాదు కృష్ణా!

"నాకు తెలుసు ఇందూ! నువ్వంత పిరికిదానివి కాదు, కానీ జీవితం అతి విలువైనది. వేసవిలో విరిసి సుగంధాన్ని విరజల్లే విరమల్లెలాంటిది. మనిషి మనసున విరిసే ప్రేమ వసంతం.

ఆ అనుభూతి ఎప్పుడూ మనసున పరిమళిస్తూనే ఉంటుంది.

మనిషి వున్నంతకాలం మనసూ

మనసు వున్నంతకాలం మమతా

మనుగడలో ఆ మధురిమా

లేకపోతే జీవితానికి అర్థం లేకుండా పోతుంది.

ఇందూ! నా మాట నమ్ము. నువ్వు ఎంతో గొప్పగా ఊహించే ఆ నట జీవితంలో సుఖశాంతులు దొరకవు....డబ్బు సంపాదించవచ్చేమో కానీ, జీవితానికి సార్థకత దక్కే కాదుగా! నిన్ను ఆకాశానికి ఎత్తేస్తూ మాట్లాడే అభిమానులే, నీ చాటున నోటికి వచ్చిన దుర్భాషలాడటానికి వెనుదీయరు.

సినీ లోకం చూడ చక్కటి లోకం. అందులో ఆకర్షణకు వశం కాని వాళ్ళు అరుదు. అగ్రనటిగా ఉన్నంత కాలం అడుగులకు మడుగులొత్తుతూ, ఆకాశానికి ఎత్తేస్తూ అనంతంగా ప్రశంసల వర్షం కురిపించే ఆ లోకమే నీ స్థానం కొద్దిగా దిగజారగానే, పూర్తిగా నిన్ను మరచిపోతుంది. ఒకప్పటి ప్రఖ్యాత తారగా గుర్తించి, నీకు నీరాజనాలివ్వరు. కనీసం మిగతా సామాన్యులకుండే గౌరవంకూడా నీకుండదు. అంతటి నిరాదరణను తట్టుకొని నువ్వు నిలబడగలవా? ఎందుకొచ్చిన బాధ చెప్పు? హాయిగా చదువైపోగానే చెయ్యాలనిపిస్తే ఏదైనా ఉద్యోగం చెయ్యి లేదా అందరు ఆడపిల్లల్లా మనసుకు నచ్చినవాడిని పెళ్ళాడి ప్రశాంతంగా జీవితాన్ని తీర్చిదిద్దుకో. ఇంతకంటే ఎక్కువగా చెప్పి నిన్ను బాధించటం నా అభిమతం కాదు నువ్వంటే నాకున్న యిష్టంకొనో, నీమీద నాకున్న ప్రేమతోనో, నిన్ను వెళ్ళకుండా ఆపు చెయ్యాలని యివన్నీ చెబుతున్నాననుకోకు ఇందూ!

నిజంగా నువ్వు ఆ ఫీల్డులో నెగ్గుకురాలేవు. నీకున్న ఆత్మాభిమానానికి తిరోదకాలివ్వటం, నీ సాధ్యంకాని పని అది నిన్ను వీడనంత కాలం. నువ్వు తారాపథాన్ని చేరలేవు. ఇది నాకు తెలిసిన సినీ నీతి" అంటున్న కృష్ణవైపు నవ్వుతూ చూస్తూ

"సినిమాఫీల్డు గురించి చాలా యిన్ఫర్మేషన్ తెలుసుకున్నావే ఇదంతా నాకోసమే తెలుసుకున్నావా? లేక నువ్వు నటుడిగా స్థిరపడాలనే ప్రయత్నం చేసి విఫలమై వచ్చావా కృష్ణా?" అంది ఇందు నవ్వుతూ.

ఇందుప్రియతో పాటు తనూ నవ్వేస్తూ

"నాకు నటుడిగా రాణించాలనే ఆశా, ఆశయం రెండూ లేవు నా అనుభవంలో ఆ ఫీల్డుకు సంబంధించి, దాన్లో ఏదో సాధించాలని వెళ్ళి భంగపడిన ఓ కుటుంబం తెలుసు. అందుకే నేను నీకంత అర్థి తంగా చెప్పగలుగుతున్నాను ఇందూ నేను నిన్ను ప్రేమిస్తున్నాను. నిజమే. కానీ నా స్వార్థంకోసం నిన్ను సినీఫీల్డులో ప్రవేశించవద్దని చెప్పడం లేదు. నువ్వంతగా ఇష్టపడితే నిన్ను పెళ్ళి చేసుకొని,స్వయంగా దగ్గరుండి నీకోసం ఆ ప్రయత్నాలు చేయగలనుకానీ....

"కానీ ఏమిటో నేను చెప్పనా? పెళ్ళి చేసుకొని ఆ ఫీల్డులోకెళితే అక్కడ ప్రొడ్యూసర్సుకూ, డైరక్టర్సుకూ, ఇంటరెస్టుండదు అంతదాకా ఎందుకు ఒకటీ, అరా దయామయులు ఛాన్స్ యిచ్చినా వివాహిత అయిన నటిమీద గ్లామర్ ఉండదు ప్రేక్షకులకు. అది లక్షలతో వ్యాపారం.రిస్కు తీసుకోడానికి ఎవరు ముందుకొస్తారు?"

"ఇందూ! అన్నీ తెలిసే నువ్వామాయలోకంమీద అభిమానాన్ని పెంచుకున్నావంటే యింకేం చెప్పగలను? నదే నీ ఇష్టం. ఇప్పటికైనా నీకోసం అనుక్షణం బాధపడే కృష్ణ, నీ ప్రియమిత్రుడొకడున్నాడని జ్ఞాపకం పెట్టుకో! నీకెప్పుడే అవసరం వచ్చినా నిస్సంకోచంగా నిర్భయంగా నాకు వ్రాయటం మరవకు. యింతకంటే యింకేం చెప్పలేను. అని గబగబా వెళ్ళిపోతున్న కృష్ణ కళ్ళలో మెరిసిన నీటి తరుకు ఇందు దృష్టిని దాటిపోలేదు.

అతను వెళ్ళిపోయిన తర్వాతకూడా ఒంటరిగా ఆ లాన్లో చాలా సేపు అలాగే కూర్చుని ఆలోచిస్తూ వుండిపోయింది.

కృష్ణ ప్రేమ తనకు దక్కటం, అతను తనని పెళ్ళి చేసుకోవాలనే అభిప్రాయానికి రావడం తన అదృష్టమని వసుధా, సరూ, రాజీ, అంతా అంటున్నారు.

కృష్ణ అంటే తనకూ అయిష్టం లేదు. మృదువుగా మెల్లగా మాట్లాడే అతని సంభాషణలు వింటూ ఎంత సేపైనా అలాగే కూర్చుండిపోతోంది. తనకూడా ఈ మధ్య తనకు తెలియకుండానే తనమీద కృష్ణ ప్రభావం పెరుగుతుందేమోననే అనుమానంకూడా కలుగుతోంది. తనకది ఇష్టం లేదు. తన ఆశలకూ, ఆశయాలకు అవరోధం కలిగించే వారైనా, ఎవరైనా వాళ్ళకు దూరంగా వుండటమే తను కోరుకుంటోంది. అందుకే కృష్ణ చెప్పే సలహాలను మృదువుగా తిరస్కరిస్తోంది. అతన్ని పెళ్ళాడి, అతని కోరికలు తీరుస్తూ ఆదర్శమైన దాంపత్య జీవితం గడపమంటే తన ఆశలకూ, ఆశయాలకూ తన చేతులతో తనే సమాధి కట్టుకోవడమన్నమాట! అలా ఒక్కనాటికీ జరగనివ్వదు. తన మనసుకు నచ్చిన అతి ముఖ్యమైన స్నేహితుల్లో వసుధది ప్రథమ స్థానమైతే, కృష్ణ ద్వితీయ స్థానాన్ని ఆక్రమించాడు. అందుకే అతని సలహాలను తిరస్కరించినా అతని స్నేహాన్ని వదులుకోలేకపోతోంది. అదే తన బలహీనత. అదే మరొకరైతే ఎంత కఠినంగానైనా బదులు చెప్పి వుండేది కానీ అందరు మెచ్చుకునే, తన మనసు ఇష్టపడే కృష్ణ కనుకే గట్టిగా చెప్పలేకపోతోంది.

ఏమైనా యికముందు తను సాధ్యమైనంతవరకూ కృష్ణకు దూరంగా ఉండాలి. లేకపోతే అతని మాటల ప్రభావం. మనసుకు పట్టి నెమ్మదిగా తనకు తెలీకుండానే అతన్ని ప్రేమించడం మొదలుపెడితే ప్రమాదం.... అంటే యిప్పుడు మాత్రం తనకు ప్రేమ లేదా? ఆ ప్రశ్నకు సమాధానం చెప్పుకోడం యిష్టం లేనట్లు మళ్ళీ తన ఆలోచనల్ని రంగు రంగుల సినీ ప్రపంచంమీద మళ్ళించుకుంది ఇందుప్రియ. కృష్ణ అన్నట్లు ఆత్మాభిమానాన్ని తను విడిచిపెట్టలేని మాట వాస్తవమే... అయినా ,ఎందుకు విడిచిపెట్టాలి? తనదగ్గర టాలెంట్ లేకపోతే కదా? ఒక్క ఛాన్సు దొరికిందంటే తనేమిటో ఒక్కసారి తెలిసే అవకాశం వచ్చిందంటే, ఆటోమాటిక్గా ఆ సినీ ప్రముఖులు తనని వెదుక్కుంటూ రాక తప్పదు. అప్పుడు తను చెప్పినట్లు వాళ్ళు వినక తప్పదు. తన ఆత్మాభిమానం వదులుకోవాల్సిన అవసరమేముంటుందింక? తృప్తిగా నిట్టూర్చి వసుధ ఇంటివైపు అడుగులు వేసింది. ఇంకా వారం రోజులే వుంది దాని పెళ్ళి. పెళ్ళవ్వగానే తీసుకువెళతాడట అతను మద్రాసు. పరీక్షలైనా వ్రాయని స్తే బాగుండునని వసుధనుకుంది. పెళ్ళి నిశ్చయమవ్వగానే కాలేజ్ మానెయ్యమన్నాడుట పెళ్ళయింతర్వాత ఎలాగూ మానెయ్యక తప్పదని తెలిసిన ఫ్రెండ్స్తో మరి కొన్నాళ్ళయినా హాపీగా గడపొచ్చని వసుధ కాలేజ్కి వస్తోంది

నేను మాట్లాడిన మాటలకు దానికి బాధవేసినట్లుంది. అందుకే క్లాసుకెళ్ళకుండా. సరాసరి యింటివైపు వెళ్ళింది. తర్వాత క్లాసెస్ కూడా పెద్దగా ఏమీ లేవుకదాని తనూ వసుధ యింటికి బయలుదేరింది ఇందుప్రియ.

ఆరోజే వసుధ పెళ్ళి. మండపమంతా కళ కళ లాడుతోంది. అందమైన అబ్బాయిలతో, అమ్మాయిలతో వారందరి మధ్య చుక్కల్లో చంద్రికలా వెలిగిపోతూ పెళ్ళి పందిట్లో ఏంకావాలన్నా నిముషాలమీద అందిస్తూ మధ్య మధ్య స్నేహితుల అల్లరి కబుర్లతో, అంటంగా నవ్వుతూ తిరుగుతున్న ఇందుప్రియనే అనుసరిస్తూ ఆమె ఎటు వెళ్ళితే అటు కన్నులు ఆ మార్గాన పరచి వుంచిన కృష్ణ కళ్ళల్లో కదలాడే ఆరాధన ఆమె మొఖంలో ఆమె దర్శన మాత్రాన వెలిగే చిరునవ్వు ఇందు దృష్టిని దాటి పోలేదు. సాధ్యమైనంతవరకూ కృష్ణ చూపుల్లో

చూపు కలవకుండా వుండటానికి ప్రయత్నించింది.

కానీ మండపం దగ్గర్లో కూర్చుని అతి శ్రద్ధగా పెళ్ళితంతు పరిశీలిస్తున్న కృష్ణ దృష్టి కోణంనుంచీ తప్పించుకొని ఎటు వెళ్ళగలదు! మండపం ముందు కూర్చున్నా కృష్ణ కళ్ళు ఇందునే వెదుకుతూండటం చూసిన వసుధ, మరోసారి ఇందు ఆవేశాన్ని కావాలని కాలదన్నుకుంటున్న అదృష్టాన్ని తలచుకొని బాధ పడింది.

పెళ్ళి వైభవంగా జరిగింది. పెళ్ళయిన మూడవరోజే నాకు షూటింగ్ వుంది, అర్జంటుగా వెళ్ళాలంటూ బయలుదేరాడు గౌతమ్ వసుధను తీసుకొని. వీడ్కోలు చెప్పడానికి. ఇందుప్రియ, కృష్ణ, సరోజా వెళ్ళారు మిగతా బంధువులతో పాటు

మాటి మాటికీ కళ్ళు తుడుచుకుంటున్న వసుధను చూసి ఇందుప్రియ తన బాధను దాచుకొని నవ్వడానికి ప్రయత్నిస్తూ.

"ఎందుకే ఏడుస్తావు? ఇంకో రెండుమూడు నెలల్లో నేనూ మీ వూరు వచ్చేస్తానుగా బి హాపీ ఐనే." అని గౌతమ్ వైపు తిరిగి.

"ఏమండోయ్ డైరక్టర్‌గారూ! మా వసుధను మీ కప్పగించాం! కంటికి రెప్పలా చూడుకోవాలి. అంతేకాదు నేను మీవూరికి వచ్చేసరికి నాకోసం కొంత ప్రయత్నంచేసి మంచి అవకాశం వచ్చేలా చూడాలి. నా ఫొటోస్ కొన్ని వసుధకిచ్చాను. మీరున్నారన్న ధైర్యంతోనే నేనా మద్రాసు మహాపట్టణం రాబోతున్నాను కనుక....

"ఇంక మీరేం చెప్పక్కర్లేదు. మీకు ఓ మంచి అవకాశం యిప్పించే బాధ్యత నాది. ఆతర్వాత పేరు ప్రతిష్టలు గడించి మీరు మమ్మల్ని మరచిపోకుండా వుంటే చాలు." అంటూ నవ్వుతున్న గౌతమ్ మాటలకు అంతా నవ్వారు. కానీ కృష్ణ ముఖం కళ తప్పడం గమనించింది వసుధ.

"మా ఇందూ విషయంలో మీకాభయం అక్కర్లేదు అది ఎంత గొప్పదయినా కావచ్చు. కానీ దాని మనసులో మార్పు రాదు

అది ఆత్మీయులుగా భావించే వాళ్ళను ఎప్పటికీ మర్చిపోదు" అంది అర్థంచేసుకున్న కృష్ణ కూడా చిన్నగా నవ్వి కృతజ్ఞతగా చూశాడు వసుధ వైపు.

గార్డు విజిల్ వేయడంతో అంతా బండి! దూరం జరిగారు. తన ప్రియ బాంధవి వసుధను దూరంగా తీసికెళ్ళుతున్న ట్రైన్‌వైపే చూస్తున్న ఇందుప్రియ కళ్ళలో కూడా నీళ్ళు నిలవడం చూసిన కృష్ణ నెమ్మదిగా ఇందు ప్రక్కకు వెళ్ళి.

"దే కిట్ రిజీ ఇందూ! ఇది మనం సంతోషించాల్సిన సమయం. వసుధ జీవితం పూలబాటలో నడవాలని కోరుకోవాలి తనని నవ్వుతూ సాగనంపాలి" అన్నాడు మృదువుగా కదలిపోతున్న ట్రైన్ వైపు చూస్తూ గౌతమ్ వసుధలకు చేయి ఊపుతూ.

ట్రైన్ కనుమరుగయిపోయిన తర్వాత కూడా అలాగే నిలబడిపోయిన ఇందు సరోజ పిలుపుతో ఉలిక్కిపడి వాళ్ళ ననుసరించింది. అందరితోపాటు వెళ్ళిపోతున్న ఇందు కృష్ణ పిలుపుతో వెనుదిరిగింది.

"ఇలారండి ఇందూ నాకార్లో డ్రాప్ చేస్తాను" అంటున్న కృష్ణకు ఇందు బదులు చెప్పకముందే సరోజా, సుమ

"పదవే ఇందూ! కృష్ణగారు డ్రాప్ చేస్తారట" అంటూ ఇందును కారువైపు నడిపించారు దారి పొడుగుతా సరోజా, సుమా. వసుధ గురించీ వసుధ అదృష్టం గురించీ నోరు మూతబడకుండా ఏదో ఒకటి వాగుతూనే వున్నారు. కృష్ణా. ఇందుప్రియ మౌనంగా ఎవరి ఆలోచనల్లో వాళ్ళున్నారు.

మరి కొన్నాళ్ళల్లో ఇందు కూడా వెళ్ళిపోతుంది ఆ తర్వాత....ఆ తర్వాత ఇందు కనిపించకపోతే తను బ్రతగ్గలడా! జీవితాంతం ఇందును తన కళ్ళల్లో పెట్టుకొని కాపాడాలనే కోరిక తీరని కోరికగానే మిగిలిపోతుందా?

ఇందు అంత స్పష్టంగా తన అభిప్రాయం తన ఆశయం చెప్పిన తర్వాత కూడా ఆమెమీద ఆశలు పెంచుకోవడం అవివేకం కాదూ! కానీ ఇందు తన జీవితంలో లేకపోతే అది అసంపూర్తిగానే మిగిలిపోతుంది. అది పూరించబడాలంటే, తన జీవితానికో పరిపూర్ణత చేకూరాలంటే మళ్ళీ ఇందుప్రియ తిరిగి వచ్చి తనని అనుగ్రహించాలి. కానీ ఆ సినీ ప్రపంచంలోకి ఒకసారి వెళ్ళిన తర్వాత తన ఇందూ, తిరిగి తనకోసం తిరిగి రాగలుగుతుందా? అంతా కాలమే నిర్ణయించాలి. వసుధ చెప్పినట్లు అక్కడికి వెళ్ళిన తర్వాత, అక్కడి వాతావరణం చూచిన తర్వాతైనా ఇందు మనసు మార్చుకో గలిగితే తను అదృష్టవంతుడే....కృష్ణ ఆలోచనలు అలా సాగుతుంటే.

ఇందు ఆలోచనలు అందుకు విరుద్ధంగా సాగుతున్నాయి. తను మద్రాసు వెళ్ళడం గురించీ....అక్కడ తనకు గౌతమ్ యిప్పించబోయే అవకాశాల గురించీ....వాటితో పరిశ్రమలో కలగబోయే కలకలం గురించీ....ఆ తర్వాత తనను బుక్ చేసుకోవడానికి ఎగబడే ప్రొడ్యూసర్ల గురించీ. పోటీలు పడబోయే డైరెక్టర్ల గురించీ, తనకేర్పడబోయే అభిమానుల గురించీ. ఎన్నో రంగు రంగుల స్వప్నాలు కంటోంది.

ఆలోచిస్తూనే ఓరగా ప్రక్కకు చూసిన కృష్ణ ఇందు పెదాలపై విరుస్తున్న నవ్వుచూసి తృప్తిపడ్డాడు. వసుధ వెళ్ళేటప్పుడున్న మూడ్ మారి సన్నగా నవ్వుతూ. ఏవో కలల్లో తేలిపోతున్నట్లున్న ఇందు ఆనందానికి కారణం తనతోపాటు కారులో రావడమే అనుకుంటున్నాడు. ఆమె ఆలోచనలు తన గురించే సాగుతున్నాయని ఊహించుకొని ఆనంద పడుతున్నాడు.

"కృష్ణగారూ! కృష్ణగారూ! ఆపండి" అని అరుస్తున్న సరోజ సుమల మాటలతో చిన్నగా నవ్వుతూ కారాపాడు.

"చాలా థాంక్సండీ! ఇందును వాళ్ళింటిదగ్గర దించేస్తారుగా" అంటున్న సరోజ మాటలకు ఈ లోకంలోకి వచ్చిన ఇందు

"నేను యిక్కడే దిగి బస్సులో వెళ్ళిపోతాను! అంటూ డోర్ వోపెన్ చేసింది. ఇందు తెరిచిన డోర్ గట్టిగా మూస్తూ

"మరేం ఫర్వాలేదు. కృష్ణగారేమీ శ్రమ అనుకోరులే, యిప్పుడు నీకు బస్సు దొరకాలంటే గంటైనా వెయిట్ చేయాలి. ఆయన డ్రాప్ చేస్తారులే వెళ్ళు. ఏమండీ కృష్ణగారూ!" అంటున్న సరోజ మాటలకు సన్నగా నవ్వుతూ "ఐడోంట్ మైండ్ కానీ ఇందుప్రియగారు భయపడుతున్నట్లున్నారు వొంటరిగా నాకార్లో రావడానికి" అంటున్న కృష్ణవైపు సీరియస్‌గా చూస్తూ

"నాకేం భయంపడండిమీకుదూరమవుతుందని ఆలోచించానంతే!" అని సర్దుకుని కూర్చుంటున్న ఇందువైపు చూసి నన్నగా నవ్వుతూ సరోజకూ, సుమకూ చేయిఊపి కారుముందుకు పోనిచ్చాడు కృష్ణ.

తను దేనికీ, ఎవరికీ భయపడనని చెప్పే ఇందు భయపడుతున్నట్లున్నారు అంటే ఎలా రియాక్ట్ అవుతుందో తెలిసే కృష్ణ అలా అన్నాడు. అందుకే ఇందు కార్లో వొంటరిగా రావడానికి తయారయింది.

"కృష్ణా! నన్నర్థం చేసుకుందింతేనా? నీ కార్లో రావడానికి నేను భయపడతానా? పైగా నన్ను ఫ్రెండ్స్ మధ్య పట్టుకొని అలా తిడతావా?"

"ఇందూ! నేను.... నేను నిన్ను తిట్టానా?" ఆశ్చర్యంగా అడుగుతూ ఇందువైపు తిరిగిన కృష్ణ గడ్డం పట్టుకొని ముద్దుగా తిప్పుతూ

"ఊ! జాగ్రత్త! అటు చూడు! రోడ్డువైపు. తిట్టు కాకపోతే ఏమంటారు దాన్ని? ఇందుప్రియగారట, ఇందుప్రియగారు" అని ఉక్రోషంగా అంటున్న ఇందు మాటలకు పెద్దగా మనసారా నవ్వాడు కృష్ణ. అతను నవ్వుతుంటే అలాగే చూస్తూ ఉండాలనిపిస్తుంది.

అంత హాయిగా నవ్వగలగటం కూడా ఓ వరమే. అది అందరికీ చేత కాదు.

ఇంకా కృష్ణవైపే నవ్వుతూ చూస్తున్న ఇందు కృష్ణ కారు పార్కు దగ్గర పార్క్ చేయడంతో ప్రశ్నార్థకంగా చూసింది.

"అయిదునిముషాల్లో వెళ్ళిపోదాము. యిప్పుడే వస్తాను" అంటూ వేగంగా కారు దిగి లోపలికెళ్ళినవాడు రెండు ఐస్‌క్రీం కప్పులతో బయటకు వచ్చాడు.

"ఊ! తీసుకో. ముందీ ఐస్‌క్రీం తిను" అంటున్న కృష్ణవైపు నవ్వుతూ చూస్తూ

"నాకు కోపం వస్తే ఐస్‌క్రీం తినిపిస్తే పోతుందని ఆ మొద్దు వసూ చెప్పి వెళ్ళిందేమిటి?" అంది.

"అవును. అంత మంచి తారకమంత్రం చెప్పిన వసుధను తిడతావెందుకు పాపం! ఈ ఐస్‌క్రీం తిని చేదిని, కోపాన్ని తగ్గించుకున్నావంటే, చల్లగా యింటిదగ్గర దించేస్తాను" అంటూ తన కప్పు తీసుకొని మెల్లిగా స్పూన్‌తో తింటున్న కృష్ణవైపు కొంటెగా చూస్తూ

"అప్పటికీ తగ్గకపోతే ఏం చేస్తావు?" అంది.

"తగ్గేంతవరకూ ఐస్‌క్రీం కప్పులు తెచ్చి అందిస్తూ కారు ఒక యించికూడా కదల్చకుండా ఇక్కడే ఉంచుతాను" అంటున్న కృష్ణ మాటలకు పెద్దగా నవ్వేస్తూ "వద్దులే బాబూ! త్వరగా నన్నింటికి చేర్చు ఈ కప్పు చాలు" అంటూ ఐస్‌క్రీం తింటున్న ఇందువైపే చూస్తూ

27

# తోడుగా తానుంటే ---- టి.పి. శాంతకుమారి - HYDGRABAD, INDIA.

గౌరవనీయులైన మామగారికి,

మీ కోడలు సరోజ అనేక నమస్కారములతో వ్రాయునది. మీకు ఆరోగ్యం బాగుందని తలుస్తాను. అట్టే తాత్సారం చేయకుండా మీరు నన్ను కన్న తండ్రిలా అర్థం చేసుకుంటారన్న నమ్మకంతో అసలు విషయాన్ని రాసేస్తున్నాను.

నేను మా పుట్టింటికి వచ్చి నెలరోజులైంది. నేను అన్నిరోజులు పుట్టింట్లో వుండాల్సిన కారణాలు నాకుగా ఏమీ లేవు. కానీ మీ అబ్బాయి నాతో పెద్దగా ఘర్షణ పడి వెళ్ళిపొమ్మన్నారు. బయటకు గెంటినంత పనీ చేశారు. ఏ నాలుగు రోజులు పోతే ఆయనకే తెలుస్తుందన్న ధీమాతో వచ్చేశాను. కానీ ఓ నెలరోజులైనా నా వుత్తరానికి సమాధానం కూడా లేదు. మొన్న మధ్య మా బాబాయి కొడుకు కనిపిస్తే పలుకరించి నాపైన చాలా చాలా చెప్పేరుట. ఒకళ్ళ సంసారం గుట్టు రట్టు చేయకూడదన్న నియమం నాది. అందుకే మా వాళ్ళకు కూడా మా బాబాయి కొడుకు వచ్చి చెప్పేంతవరకు తెలీదు. వ్యవహారం ముదిరి మూడోవాళ్ళు కలుగజేసుకోకుండా మనమే పరిష్కరించుకోవాలని మీకు తెలియపరుస్తున్నాను. జీవితంలో ఏ సంఘటనా మళ్ళీ జరక్కపోవచ్చు. కానీ, కొన్ని సంఘటనలవల్ల జీవితాలే మారిపోతాయి. అలా మారిపోయే ముందర మనం చేయగలిగినంత చేస్తే పశ్చాత్తాప పడక్కర్లేదని నా అభిప్రాయం. అందుకే మీకు ఈ వుత్తరం.

ఇట్లు - మీ కోడలు సరోజ.

ఎంతో హుషారుగా కవరు చించిన జయంత్‌రావుగారికి వుత్తరం చదువుతున్న కొద్దీ సీరియస్‌గా తయారైంది ముఖం. నిట్టూర్చారు. "సరే, ఈ కవర్లో కూడా ఏముందో చూద్దాం" అనుకుంటూ మరో కవరు చించారు. అబ్బాయి ప్రకాశ్ దగ్గర్నుంచి వచ్చింది. ఆత్రంగా అక్షరాల పంక్తుల వెంబడి పరుగెత్తాయి ఆయన చూపులు.

డియర్ డాడీ,

మీరు క్షేమమని తలుస్తాను. ఇకపోతే నా క్షేమం సంగతి - సరోజ పుట్టింటికి వెళ్ళిపోయింది. ఆ సంగతి ఈపాటికి ఓ అరడజను ఉత్తరాల్లో తెలిసే వుంటుంది. నాకే నెల్లో ఓ పది రాసింది లెండి. అందుకే వాళ్ళ బాబాయి కొడుకు కనబడితే చెప్పాను, ఈ నాన్సెన్సు అంతా ఆపమని. మరి లేకపోతే చూడండి డాడీ! సరోజ ఎంత పొగరో, గర్వమో. మొన్న మొదటి తారీకు జీతం తెచ్చియిచ్చి, "ఏమండీ, ముఖ్యంగా నా జీతమే ఆధారం. నాన్నేమో రిటైరు అయ్యారు. మిగతావాళ్ళు చిన్నవాళ్ళు. కనీసం ఓ రెండువందలు పంపుదామండీ" అంది. నాకు ఒళ్ళు మండిపోయింది. రెండొందలు పంపిస్తూ నా సరదాలు తగ్గించుకోవలసిన అవసరమేమిటట? అదేమాట ఖచ్చితంగా చెప్పాను. - "ఏమీ పుచ్చుక్లేదు" అని - ఆవిడగారు సంపాదిస్తోంది గాబట్టి పంపడానికి ఆవిడకు హక్కు వుందట. కానీ నా అంగీకారమూ వుంటే బాగుంటుందట. హక్కుల గురించి మాట్లాడే అమ్మాయితో వుంటూ నేను భర్తను కంట్రోలు చేసే హక్కును పోగొట్టుకోలేను. అందుకే వెళ్ళిపొమ్మన్నాను. చూడడానికి నంగనాచిలా వుంది. పెళ్ళైన రెండు నెలలకే హక్కులని అంటోంది. ఎక్కణ్ణించి ఏమీ ఎరగనట్లు వుత్తరాలు. "సంసారం - గుట్టు, పరస్పర సహకారం" ఇవి ఆవిడ స్లోగన్స్. ఎనీవే. ఐ డోంట్ కేర్. ఇది వూరికే మీ ఇన్ఫర్మేషన్ కోసం. వుంటాను.

— మీ ప్రకాశ్.

ఉత్తరం చదివిన జయంతరావు గారు నీరసంగా వాలుకుర్చీలో జారగిలబడ్డారు. తాను కట్టిన వూహాసౌధాలు పేకమేడల్లా కూలిపోయినట్లనిపించింది. ప్రకాశ్ పెళ్ళికి తను చిన్నపిల్లాడిలా ఎంత సంబరపడ్డాడని - పెళ్ళయినప్పటి నుంచీ కోడలు ఏదో విశేషం వుందన్న సంగతి రాస్తుందని ఎదురుచూస్తున్నారు. ఉద్యోగాలవల్ల ఈ దూరాభారాలు.. అందుకే ఇంకా మూడేళ్ళ సర్వీసున్నా ఏ మనుమడో, మనుమరాలో పుడితే వాలంటరీ రిటైర్‌మెంట్ తీసుకుని, వెళ్ళిపోయి ఆ బుల్లి బుల్లి చేతుల్ని చూస్తూ ఆడుకోవాలని తహతహ. ఈ ఆలోచనలతో వుత్తరాలు చించి చదివిన జయంత్‌రావుకి విద్యుద్ఘాతమే తగిలింది. మెదడంతా మొద్దుబారిపోయింది. ఇంతకన్నా మంచి సమయం దొరకదన్నట్లుగా అంతరాత్మ మనస్సుపై పొరల్లోకి చాలా యేళ్ళ తర్వాత నిర్భయంగా, నిస్సంకోచంగా వచ్చి నిలబడింది విశ్వరూపం చూపుతూ. ఆ విశ్వరూపంలో గతమంతా సినిమా రీళ్ళలాగా చూస్తున్నారు జయంత్‌రావు..

....

వాసంతితో తను హాయిగా గడిపిన రోజులవి. రోజూ ఎంతగా, తియ్యని అనుభూతిగా వుండేది వాసంతి సాహచర్యం. జీవితంలో పరిపూర్ణమైన ఆనందాన్ని చవిచూశాడు. ఆ ఆనందాన్ని ఇంకా ప్రకాశవంతం చేస్తూ చిన్ని ప్రకాశ్ బుల్లి బుల్లి మాటలు.

అలా ప్రశాంతంగా వున్న వాసంతి, జయంత్ సంసారసాగరంలో అశాంతి అలలు రావడం మొదలెట్టాయి. - వాసంతి తండ్రి చలపతి గారి హఠాన్మరణంతో. ఆ ఇంటి పెద్దకూతురు వాసంతి. ఆమె తర్వాత ముగ్గురు చెల్లెళ్ళు, ఒక తమ్ముడు. అందరూ చదువుకుంటున్నవాళ్ళే. చిన్న సంఘటనకే స్పందించే వాసంతి మనస్సు ఈ సంఘటనతో చలించిపోయి చాలారోజులు కోలుకోలేదు. ఆఫీసుకు యాంత్రికంగా వెళ్తోంది. జీతం అందుకున్న రోజున వాసంతికి - ప్రతి ఫస్టుకు మిఠాయిలు తెచ్చి అందరికీ ఇచ్చేవారు కదా నాన్న అని గుర్తుకు వచ్చింది. తను ఒక రకంగా అదృష్టవంతురాలు. నాన్నగారి ఆప్యాయతను పెళ్ళయ్యేంతవరకూ పొందగలిగింది. ఇప్పుడు భర్త అనురాగంలో రోజులు గడిచిపోతున్నాయి. కానీ, తన చిన్న చెల్లెళ్ళు, తమ్ముడి సంగతో. బిక్కమొహాలతో వాళ్ళని చూస్తుంటే కడుపులో చెప్పలేని బాధ. ఆ బాధ కొంచెమైనా తగ్గాలంటే కనీసం తన తమ్ముడి చదువు పూర్తయ్యేంతవరకూ తను వాళ్ళకు శాయశక్తులా సహాయపడాలి. నాన్నగారి బాధ్యత తను తీసుకోవాలి" అని నిర్ణయించుకున్నాక మనస్సు తేలికైంది. పర్మిషన్ అడిగి ఇంటికి ముందే బయలుదేరింది. జయంత్‌ను కూడా తీసుకెళ్ళాలని.

కానీ సంగతి విన్న జయంత్ తల్లిదండ్రులు అంతెత్తున ఎగిరారు. ఉద్యోగం చేసే అమ్మాయిని చేసుకుని మాకేమిటి లాభం అన్నారు. పెళ్ళంటూ చేసుకున్నాక ఆ అమ్మాయి జీతంపై పుట్టింటివాళ్ళకు అధికారం లేదన్నారు. జయంత్ కూడా తను డబ్బు ఇవ్వదలుచుకున్నానని చెప్పేసరికి షాకు తిన్నాడు. కాసేపయ్యాక, "ఎలా వాసంతీ - రెండు సంసారాలూ చూడాలంటే ఎలా కుదురుతుంది" అన్నాడు.

వాసంతి అవేవీ లెక్కచెయ్యకుండా పెళ్ళి డబ్బిచ్చి వచ్చేసరికి ఇంట్లో పెద్దగొడవ. ఆ మరునాటి నుండి చిలికి చిలికి గాలివానైనట్లు వాసంతిని అడుగడుగునా మాటలంటూ మనశ్శాంతి లేకుండా చేశారు. ఖర్చులు తగ్గించుకోవాల్సి వచ్చేసరికి జయంత్ సైతం వాసంతిని అర్థం చేసుకోకపోగా నీ డబ్బువల్లే నీమీద ఇంత ప్రేమగా వుండేవాణ్ణి అన్నట్లు ప్రవర్తించసాగాడు.

ఓసారి జయంత్ ఆఫీసు పనిమీద టూర్ వెళ్ళినప్పుడు అత్తగారు పూర్తిగా విజృంభించి వాసంతిని "అంత ప్రేమ, పోకూడా వాళ్ళ మీదే వున్నప్పుడు వాళ్ళదగ్గరే వుండు" అని గెంటేసి జయంత్ వచ్చేసరికి వాసంతి మీద లేనిపోనివి చెప్పింది.

అసలే పొంగిపొరలాడుతున్న జయంత్ మనస్సు విరిగిపోయింది.

...

ఆ తరువాత ఎన్నోసార్లు వాసంతి తన ఆఫీసుకు వచ్చింది పరిస్థితి వివరిద్దామని. తన తండ్రికి ఉత్తరం వ్రాసింది సంసారాన్ని పాడుచెయ్యవద్దని ప్రాధేయపడుతూ. తను లెక్క చెయ్యలేదు సరికదా తల్లితండ్రి ప్రోత్సాహంతో విడాకులకు అర్జీ పెట్టుకున్నాడు. ఆఖరుకి ప్రకాశ్‌ను కూడా తన దగ్గరే ఉంచేసుకున్నాడు.

అయినా గత యిరవై యేళ్ళుగా సద్దు చెయ్యని అంతరాత్మ ఈరోజు ఇన్ని గుర్తుకు తెస్తుందేం అనుకున్నాడు జయంత్. అసలు తను అంతరాత్మని మాట్లాడనిస్తేగా కద. దాని నోరు నొక్కేశాడాయె ఇన్నేళ్ళూ. స్వయంగా అనుభవానికి వస్తే కాని తెలియదని పెద్దలు బాగానే చెప్పారు. మనుమడో, మనుమరాలో పుడితే చూడాలని ఆత్రుతగా ప్రస్తుతం తను యింత బాధపడుతున్నాడే — నవమాసాలు మోసి, కని — ప్రకాశ్‌ని వాసంతి నుండి దూరం చేశాడు తాను. ఖుంగా ఎంత క్షోభ అనుభవించిందో అనుకున్నాడు. వాసంతి తోడులేక తన జీవితం మోడుబారిపోయింది. ప్రకాశ్ మొండివాడుగా తయారయ్యాడు — స్త్రీ సంరక్షణ లేక సున్నితత్వమే రాలేదేమో వాడికి అనిపిస్తోంది. ఒక్కసారిగా జయంత్ తన అహంభావం వల్ల తను జీవితంలో ఎంత కోల్పోయాడో తెలుసుకోవడమే గాక, వాసంతి జీవితాన్ని అన్యాయంగా అలా చేసినందుకు పశ్చాత్తాపంగా కనుల వెంట నీళ్ళు జలజల రాసాగాయి. కరుడు గట్టిన కక్ష కరిగినట్లు. మనసులో ఓ మూల చిరు ఆశ ఉరుకులాడింది వెళ్ళి వాసంతికి క్షమాపణలు వేడుకొని తీసుకొద్దామా అని. తన పిచ్చిగానీ, ఆనాటి సీతే తన ఆత్మాభిమానం దెబ్బతిన్నాక భూదేవి ఒడిలో తల దాచుకుంది. అలాంటిది యిరవైయేళ్ళ తరువాత తను అడుగుతే వస్తుందా? తను సాయంసంధ్యలో సూర్యుడు ఉదయిస్తున్నాడేమోనని ఎదురుచూస్తున్నాడు.

ఒక జీవితకాలం పట్టింది ఒక చిన్న నిజాన్ని తెలుసుకోవడానికి తోడుగా తనుండాలని అనుకోవడానికి. కాబట్టి వెంటనే వెళ్ళి ప్రకాష్‌కి తాను స్వానుభవాన తెలుసుకున్న నిజాన్ని చెప్పాలి. తనమాట మీద ఓరి, గౌరవం వున్న ప్రకాశ్ తన మాట తప్పక వింటాడన్న నమ్మకంతో వెంటనే ప్రయాణమయ్యాడు.

---

## కన్నె కళ్ళు

— దేవుల అప్పలరాజు
VISAKHAPATNAM, INDIA

అందరూ
వయసొచ్చిందన్నప్పుడు
ఆనందంలో
విరిసే విరియని కలువలు!

పెద్దలంతా
పెళ్ళి చూపులన్నప్పుడు
సిగ్గులో
మేఘాల చాటున మెరిసే తారకలు!!

కట్నాల బేరం కుదరక
కళ్యాణం ఆగిపోయినప్పుడు
కసిలో
కణ కణ మండే రెండు రవిబింబాలు!!!

---

కారుకు ఆనుకొని నుంచున్న కృష్ణ కళ్ళలో మెదిలే భావాలు చూడగలిగితే ఇందు ఎప్పటికీ కృష్ణను వదలి మద్రాసు వెళ్ళాలనుకునేది కాదేమో?

